RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 136 పేజీలు: 08 గురువారం30అక్టోబర్2025



## గల్లీ లీడర్లలా తిరుగుతున్నా మంత్రులు..

ప్రజా గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లు నమోదు చేయించినట్లు తెలిసిందని, ప్రజలు ఎలాగూ ఓటు వేయరని తెలిసి, దొంగ ఓట్లతో గెలవాలని చూస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు.నియోజకవర్గంలో 13 వేల దొంగ ఓట్లు సృష్టించారని, ప్రజలు అప్రమత్తంగా లేకపోతే కాంగ్రెస్‌కు చెందిన వారు ఎవరో ఒకరు ఓటు వేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడికే మూడు ఓట్లు ఉన్న విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో మంత్రులు కొత్త వేషాలు వేసుకుని అభివృద్ధి చేస్తామని గల్లీ లీడర్లలా తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.



## హన్మకొండకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు

ప్రజా గొంతుక డెస్క్ హన్మకొండ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల శాశ్వత, తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేసేందుకు పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 14 నవంబర్ 2025 నాటికీ క్రీడా పాఠశాలను ప్రారంభించాలని అందుకు అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంత ప్రజల ఆకాంక్షల ప్రతిబింబంగా ఈ నిర్ణయం నిలుస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు




## అభివృద్ధి కావాలా అబద్ధాలుకావాలా

ప్రజా గొంతుక డెస్క్ మీకు అభివృద్ధి కావాలా.. అబద్ధాలు కావాలా... తెలుసుకోవాలి..ప్రయాణించే బండి ఎక్కాలి...కానీ మూలకువడ్డ కారు ఎక్కితే మీరు ముందుకు పోలేరు.. పొన్నం ప్రభాకర్మాట్లాడుతూ అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉందని, బీఆర్ఎస్ కేంద్రంలో లేదు.. రాష్ట్రంలో లేదు..

## రీయింబర్స్‌మెంట్ పైవిజిలెన్స్

ప్రజా గొంతుక డెస్క్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో అవకతవకలు, అక్రమాలపై చె క్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

## మహారాష్ట్రలో రైతన్నల గర్జన

ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్రలో అధికార బీజేపీ నేతృత్వంలోని మహాయుతి సర్కారుకు వ్యతిరేకంగా రైతన్నలు రోడ్డెక్కారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా తక్షణమే పూర్తి రైతు రుణమాఫీ అమలుచేయాలని డిమాండ్ చేశారు. ప్రహార్ జన్‌శక్తి పార్టీ నాయకుడు బచ్చూ కడూ సారథ్యంలో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో రైతులు బుధవారం తమ ఆందోళనను ఉధృతం చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే రైళ్లను ఆపేస్తామని కూడా కడూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## ఏ సీటూ ఖాళీగా లేదు..

ప్రజా గొంతుక డెస్క్ సీఎం, పీఎం పోస్టులు అని, అవేమీ మీ కోసం ఖాళీగా లేవని కేంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా ధ్వజమెత్తారు. ఈ రోజు(బుధవారం, అక్టోబర్ 29వ తేదీ) దార్భంగాలో ఎన్నికల ర్యాలీ చేపట్టిన అమిత్ షా.. కాంగ్రెస్ నేతృత్వంలోని మహా కూటమిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.అసలు కాంగ్రెస్‌లో కానీ ఆర్జేడీలో కానీ వెవరైనా యువ కాంగ్రెస్ నేతలకు టికెట్లు ఇచ్చారా? అని అమిత్ షా ప్రశ్నించారు. తమ ఎన్డీఏ కూటమి మాత్రం యువ నేతల్ని ప్రోత్సహించే క్రమంలో చాలా మందికి టికెట్లు ఇచ్చిందన్నారు. ‘ఒకరేమో( లాలూజీ) తన కుమారుడిని సీఎం చేయాలనుకుంటున్నారు.. మరొకరు(సోనియా జీ) తన తనయుడు రాహుల్ గాంధీని దేశానికి పీఎం చేయాలని అనుకుంటున్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం30అక్టోబర్2025

# సైక్లోన్ అలర్ట్ మొంథా ప్రభావం...



జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ు కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచనలు...నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:29 అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు...ఎడతెరిపి లేని వర్షం ు విద్యుత్ ప్రమాదాలపై జాగ్రత్తలు తీసుకోవాలి... ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, వైర్ల దగ్గరికి వెళ్లకండి...లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలాలి...పాడుబడిన ఇళ్లలో ఎవరూ ఉండకూడదు ు ప్రమాదం అవకాశం ఉంది...బుధవారం జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడీలకు స్థానిక సెలవు...భారీ వర్షాల పర్యవేక్షణకు 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు...అత్యవసర సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800-425-1442 సంప్రదించండి...మొంథా" తుఫాను కారణంగా నల్గొండ జిల్లాలో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి ు ప్రజలు జాగ్రత్తగా ఉండాలి...

# మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండండి...




హాలియా ఎస్ ఐ...బి.సాయి ప్రశాంత్ నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:29ఇప్పటికే మన ఊరు చెరువులు, కుంటలు నిండుకుండాలా ఉన్నాయిచెరువులు మత్తడి పొసే అవకాశం, వాగులు పొంగే పరిస్థితులు ఉన్నాయి.మత్తడి, వాగులు దాటే ప్రయత్నం చేయకండి.రోడ్డుపై వెళ్ళేటప్పుడు గుంతలు గమనించండి.మీరు క్షేమంగా ఉండాలి పోలీస్ ఉన్నది మీ కోసమే. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రండి. మీ రక్షణ మా బాధ్యత.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి ఫోన్ చెయ్యండి.

# పిల్లుట్ల గ్రామంలో భారీ చోరీ.



శివంపేట. ప్రజా గొంతుక,న్యూస్, అక్టోబర్ 29: మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు హల్చల్ చేశారు.గ్రామానికి చెందిన గంగుల కృష్ణారెడ్డి అనసూయ దంపతులు ఇంట్లో నిద్రిస్తున్నగా గుర్తు లేని దుండగులు ఇంటి పైకప్పు నుండి లోపలికి చోరబడ్డారు. బీరువాలోని నలుగు తులాల బంగారము నగదు 60 వేల రూపాయలను ఎత్తుకెళ్లారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక శివంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.




# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :- గత 24 గంటలుగా అచ్చంపేట సబ్ డివిజన్ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాస్ తెలిపారు.అవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటకు వెళ్లవద్దని ఆయన సూచించారు. పాత మట్టి ఇళ్లలో నివసిస్తున్న వారు అవి కూలే ప్రమాదం ఉండవచ్చని హెచ్చరిస్తూ, సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.అచ్చంపేట నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారులు కూడా వరద నీటితో నిండిపోయాయని, ఆ ప్రవాహాల్లో ప్రయాణించేందుకు సాహసించవద్దని వాహనదారులకు సూచించారు.ప్రజల రక్షణ కోసం సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ పల్లె శ్రీనివాస్ కోరారు. "ప్రజల ప్రాణాలే ప్రాధాన్యం. ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దు. సహకరించండి, జాగ్రత్తగా ఉండండి," అని ఆయన అన్నారు.

# హరీష్ రావును పరామర్శించిన శివంపేట బిఆర్ఎస్ నాయకులు.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 29: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నివాసంలో కలిశారు. మంగళవారం హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మృతి చెందడంతో శివంపేట మండల తాజా మాజీ జెడ్పీటీసి పబ్బ మహేష్ గుప్తతో పాటు, మండల నాయకులు తన్నీరు హరీష్ రావును కలిసి పరామర్శించారు. సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట వెంకటేష్, వంజరి కొండల్, బాసంపల్లి పోచ గౌడ్, కోవూరి వెంకటేష్, మియ్యది సింహం, ముద్దగల లక్ష్మీనరసయ్య, గొండ స్వామి, దొడ్లే అశోక్, ముద్దగల రాజు, కొత్తపేట శీను తదితరులు పాల్గొన్నారు.


# శ్రీశైలంఉత్తరద్వారంఉమామహేశ్వర ఆలయం వద్ద భక్తులకు విజ్ఞప్తి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- గత నాలుగు రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా శ్రీశైలం ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం పరిసర ప్రాంతాల్లో తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయి. కొండ పైన, కొండ కింద రహదారులు దెబ్బతిన్నాయి. కొండ చరియలు విరిగిపడటంతో భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఆలయ కార్య నిర్వహణాధికారి శ్రీనివాస్ రావు,చైర్మన్ బీరం మాధవ రెడ్డి, పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది కలిసి భక్తులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితులు సద్దుమణిగే వరకు ఆలయానికి రాకూడా ఉండాలని, భద్రతను ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు.అలాగే అధికారులు భక్తులను శాంతంగా సహకరించాలంటూ, పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిన వెంటనే ఆలయ దర్శనాలు పునరుద్ధరించబడతాయని తెలిపారు.

# మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండండి

-ప్రజలకు మిల్స్ కాలనీ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ విజ్ఞప్తి ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఇప్పటికే మన ప్రాంతం లో చెరువులు,కుంటలు నిండుకుండాలా ఉన్నాయి.చెరువులు మత్తడి పొసే అవకాశం,వాగులు పొంగే పరిస్థితులు ఉన్నాయి.మత్తడి,వాగులు దాటే ప్రయత్నం చేయకండి.రోడ్డుపై వెళ్ళేటప్పుడు గుంతలు గమనించండి.మీరు క్షేమంగా ఉండాలి.పోలీస్ ఉన్నది మీ కోసమే.అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రండి.మీ రక్షణ మా బాధ్యత.డయల్ 100 కి కాల్ చేయాలని లేదా మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ నెంబర్:8712685006,మిల్స్ కాలనీ సర్కిల్ ఇన్స్పెక్టర్ నెంబర్:8712685119 కాల్ చేయాలని అని అన్నారు.



# అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 29: మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన పట్నం శ్రీనివాస్ కు చెందిన వరి ధాన్యం అకాల వర్షానికి తడవడం జరిగింది. పట్నం శ్రీనివాస్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని సంబంధిత అధికారులను కోరడం జరిగింది. మండల వ్యాప్తంగా తడిసిన వరి ధాన్యాలను ప్రభుత్వ కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన గుమ్మడి మహిపాల్, గుమ్మడి రాములు,చెన్నా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాను ప్రభావం అప్రమత్తతే ప్రజల శ్రీరామరక్ష : టీపీసీసీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్రాజీవ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /హైదరాబాద్ బ్యూరో :- బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను మొంథా తీరం దాటి ఉత్తర,వాయువ్య దిశగా కదులుతూ, బుధవారం తెలంగాణ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని టీపీసీసీ డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ యం.రాజీవ్ తెలిపారు.తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, ఈదురుగాలులు వీసే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. రెడ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించగా, బస్సులు, రైళ్లు రద్దు చేసినట్టు తెలిపారు.టీపీసీసీ డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రాష్ట్ర చైర్మన్డా.యం రాజీవ్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహాయక చర్యలకు సిద్ధంగా ఉందని చెప్పారు. తుపాను తీవ్రత దృష్ట్యా అవసరమైతే మాత్రమే ప్రజలు బయటకు రావాలని, లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.తుపాను సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు సహాయం చేసేందుకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. విద్యుత్,మున్సిపల్, పోలీస్ సహా ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.వేరే ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని, రైతులు విద్యుత్ శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలని టీపీసీసీ డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రాష్ట్ర చైర్మన్ డా.యం రాజీవ్ విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో మద్దూరు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. "బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సందీప్ ముదిరాజ్"



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:29:: మద్దూరు న్యూస్:: భారీ వర్షాల నేపథ్యంలో మద్దూరు మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని , ముంపు ప్రాంతాల్లో దాన్యాన్ని దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు తీసుకువెళ్లాలని బీజేవైఎం మద్దూరు మండల ప్రధాన కార్యదర్శి నారదాసు సందీప్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రానున్న రెండు మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల కింద, పాడైన భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ప్రజలు ఉండకుడదు అని సూచించారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్ద కు వెళ్ళవద్దని తెలిపారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల సమయంలో మాత్రమే బయటకు వెళ్లాలని, రైతులు పంటలను తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముంపు ప్రాంతాలు, వరద ప్రాంతాల్లో ఉన్న దాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తీసుకు వెళ్లాలని రైతన్నలను కోరారు.

# మొంథా తుఫాన్ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండండి

వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ తొలి వరంగల్ మాజీ మేయర్,మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విజ్ఞప్తి ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):మొంథా తుఫాన్ భారీ వర్షాల కారణంగా నీటితో నిండిన రహదారులపై ప్రయాణం చేయవద్దు.విద్యుత్ తీగలు,ట్రాన్స్ఫార్మర్ల దగ్గరకి వెళ్ళవద్దు పిల్లలను బయటకు వెళ్లనీయకుండా జాగ్రత్త వహించండి.తక్కువ ప్రదేశాల్లో ఉంటే సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి.చెట్ల కింద,ఓపెన్ ప్రదేశాల్లో నిలబడవద్దు పాత ఇళ్లు,పాత గోడల దగ్గర నివసించే వారు జాగ్రత్తగా ఉండండి.రైతులు పొలాల్లోకి వెళ్ళేముందు పరిస్థితి అంచనా వేసుకోవాలి.వాగులు దాటేటప్పుడు జాగ్రత్త వహించండి.స్థానిక అధికారుల అని అన్నారు సూచనలను తప్పనిసరిగా పాటించండి.ప్రజల ప్రాణ భద్రత మాకు అత్యంత ప్రాధాన్యం.అందరూ సురక్షితంగా ఉండాలి అని అన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జలదిగ్బంధంలో మార్లపాడు, కేశ్యతండాముంపుగ్రామాలు



ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు సాయం కోసం ప్రజల ఎదురుచూపులు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- మొంథా తుఫాను ప్రభావం నల్లమలలోని ప్రజానీకంపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఎడతెరిపిలేని వర్షాలతో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం పరిధిలోని మార్లపాడు, కేశ్యతండా గ్రామాల ప్రజలు జులాదిగ్బంధంలో చిక్కుకుపోయారు. వర్షం ఉధృతితో సమీపంలోని చెరువులు వాగులు తెగిపోవడంతో గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పలువురి రైతుల పశు సంపద నీటిలో కొట్టుకుపోయింది. ఈ రెండు గ్రామాలు మన్నెవారిపల్లి సమీపంలోని ఎస్ఎల్బీసీకి అనుబంధంగా నిర్మిస్తున్న నక్కలగండి జలాశంలో ముంపు గ్రామాలుగా ప్రకటించారు. వీరికి పునరావసం కల్పిస్తామని ఇప్పటికీ న్యాయం చేయలేదు. దీంతో జలాశయంలో భూములు కోల్పోయిన ప్రజలు పునరావాసం, మెరుగైన ప్యాకేజీ కోసం ఎదురుచూస్తున్నారు. కాగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రెండు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.ప్రజలు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లే అవకాశం లేకపోవడంతో సమీపంలోని చెట్ల కింద పశువుల కొట్టాల కింద నిలబడి బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. వర్షం నీరంతా ఇళ్లలోకి వచ్చి చేరింది. దీంతో పత్తి, వరి ధాన్యాలు పూర్తిగా తడిసిపోయాయి. వాటిని అతి కష్టం మీద రైతులు సంచుల్లో నింపుకొని ఇతర ఎత్తైన ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. పొలాల్లోని పశువులు నీటి ఉధృతిలో కొట్టుకుపోయావని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వీటితోపాటు బోరు మోటర్లు పొలాల్లోనూ పంటలు పూర్తిగా నీళ్లలో మునిగిపోయాయని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రస్తుతం మార్లపాడు తండా, కేష్యతాండ గ్రామాల చుట్టూ భారీగా వర్షం నీరు నిలవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో సెల్ ఫోన్ లలోనూ చార్జింగ్ లేదని.. ఒక రకంగా సమాచారం బయట వ్యవస్థలకు తెలియజేసే అవకాశం లేకుండా పోయిందని ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు తీవ్రంగా ఉండటంతో ఇళ్లల్లో వంట చేసుకోలేదని వృద్ధులు చిన్నారులు ఆకలితో అవస్థలు పడుతున్నామని తెలిపారు. రెండు గ్రామాల ప్రజలు అధికారుల సాయం కోసం ఎదురుచూస్తున్నారు. గ్రామస్తులకు ఎలాగైనా కనీసం ఆహారం అందించే ఏర్పాట్లు చేయాలని పలువురూ గ్రామస్తులు విజయక్రాంతితో ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే సహాయ చర్యలు ప్రారంభం: ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణమార్లపాడు తండా, కేశ్యాతాండ ప్రజలకు తక్షణమే సహాయ చర్యలు ప్రారంభిస్తున్నామని "ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రజా గొంతుక న్యూస్ తో " తెలిపారు. గ్రామస్తులకు ఆహారాన్ని అందించేందుకు ఏర్పాటు చేయాలని డి.ఎస్.పి కి సూచించానని చెప్పారు. వెంటనే వారికి ఆహారం అందే విధంగా చూస్తారని అన్నారు. అలాగే వారికి పునరావాస కల్పన చర్యలను వీలైనంత త్వరగా ప్రారంభించి నెల రోజుల్లో పూర్తిచేసేలా చూస్తామన్నారు. ఇప్పటికే రెండు గ్రామాల ప్రజలు కొంతమంది మన్నె వారి పల్లి కి చేరుకున్నారని వారికి సైతం అవసరమైన అన్ని రకాల సహాయ చర్యలు ప్రభుత్వం ద్వారా అందిస్తామని చెప్పారు. రెండు గ్రామాల ప్రజలకు అవసరమైన సహాయక చర్యలను పోలీస్, రెవిన్యూ, ఇతర శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు. సమస్య గురించి రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్ళేందుకు ప్రయత్నించగా అచ్చంపేట తహసిల్దార్ ఫోన్ లో స్పందించలేదు.

# గోపరాజుపల్లి మార్కెట్ లో తడిసి ముద్దయిన ధాన్యం



వలిగొండ అక్టోబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి వ్యవసాయ మార్కెట్లో రైతులు వరి ధాన్యాన్ని మార్కెట్లో పోసి నెల రోజులు కావస్తున్నప్పటికీ నేటి వరకు ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో భారీ వర్షాల నేపథ్యంలో ధాన్యం మొత్తం తడిసి ముద్దయి రైతన్నలు బుధవారం భారీ వర్షం వస్తున్నప్పటికీ మార్కెట్లో తడిసిన ధాన్యాన్ని చూస్తూ లబోదిబోమంటూ కన్నీరు పెట్టారు ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యాన్ని వెంటనే వేగవంతంగా కొనుగోలు ప్రారంభించాలని రైతులు కోరారు

# శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ గుడి నిర్మాణ స్థలముకు వినతిపత్రం.







వినతి పత్రం అందజేసిన న్యూ ఎం ఐ జి విశ్వకర్మ అధ్యక్షుడు రవి చారి. ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రపురం అక్టోబర్ 29. జగద్గురు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ దేవాలయం ఏర్పాటు చేయాలని కోరుకుంటూ విశ్వబ్రాహ్మణ సంగీయులందరూ కలసి న్యూ ఎం ఐ జి కాలనీ సొసైటీ కార్యాలయం లో అక్టోబర్ 29న గురువారం వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా శ్రీ గోవిందమాంబ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ భగవానుడి దేవాలయం నిర్మాణం ఏర్పాటు చేయాలని సంకల్పించారు. న్యూ ఎం ఐ జి కాలనీ లో విశ్వ సృష్టికి మూలాధారమైన విశ్వకర్మ భగవానుడి దేవాలయానికి స్థలం కేటాయించాలని సంఘం తరుపున సొసైటీకి వినతి పత్రం ద్వారా కోరినట్లు సంఘం పెద్దలు రవిచారి తెలిపారు. ఈ విషయమై సొసైటీ అధ్యక్షులు అజీమ్ సానుకూలంగా స్పందించారని వివరించారు.పలువురు సంగీయులు మాట్లాడుతూ న్యూ ఎం ఐ జి కాలనీ సంగీయులు మాట్లాడుతూ కాలానీలో విశ్వకర్మ దేవాలయం ఏర్పాటు చేయాలని సొసైటీ వారికి విశ్వకర్మీయులందరి చేత సంతకాలు సేకరించి వినతి పత్రాన్ని అందజేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గోవిందమాంబ విశ్వకర్మ సంగీయులు రవి చారి ప్రెసిడెంట్,సుజనా చారి వైస్ ప్రెసిడెంట్, రామ్మూర్తి, బ్రహ్మచారి, భిక్షమాచారి, నరసింహ చారి,నాగ చారి, శ్రీనివాస్ చారి, వీరబాబు, దుర్గాప్రసాద్ చారి, బాలకృష్ణ చారి, వసంత్,మల్లేష్ చారి,కిషోర్ చారి, రాజేష్ తదితరులు, కాలనీ పెద్దలు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# భారీతుఫాను ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





(మర్రిగూడ ఎస్సై మునగాల కృష్ణారెడ్డి). (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మర్రిగూడ మండల కేంద్రంలోఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు మరియు వాటి కారణంగా ఏర్పడిన వరద నీటి ప్రవాహ పరిస్థితిని మర్రిగూడ ఎస్సై మునగాలకృష్ణ రెడ్డి బుధవారం క్షుణ్ణంగా సమీక్షించారు. రాబోయే మూడు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, మర్రిగూడ మండల ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారు మాట్లాడుతూ మర్రిగూడ మండల పరిధిలో నీ రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు ట్రాన్స్ఫర్ ల వద్ద, పాత గోడలు, కాంపౌండ్ వాల్స్ దగ్గర నిలబడకుండా జాగ్రత్త పాటించాలని అన్నారు.అదేవిధంగా,వాగులు, కుంటలు,చెరువుల వరద నీటిపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. మరింత పటిష్టంగా బందోబస్త్ నిర్వహించాలని, ముందస్తు జాగ్రత్త చర్యలను పటిష్టం చేయాలని సూచించారు. ముఖ్యంగా, రాకపోకలకు ఆటంకం కలిగించేలా పొంగిపొర్లుతున్న వాగులు మరియు నాళాల దగ్గర రోడ్డులను బ్లాక్ చేయాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరిధిలో ఉన్న పోలీస్ స్టాప్ ఇతర శాఖల అధికారులు మరియు గ్రామాల పెద్దలతో కలసి సమన్వయంతో పని చేయాలని కోరారు. బందోబస్త్ విధులలో పాల్గొనే సిబ్బంది మరియు అధికారులు తప్పకుండా రెయిన్ కోట్లను వినియోగించి, తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.అనంతరం మర్రిగూడెం మండల ప్రజలకు కొన్ని కీలకమైన సూచనలు చేశారు:ప్రజలు ఎవ్వరూ కూడా నీటి ప్రవాహం వేగంగా వెళ్తున్న వాగులను, కాలువలను, రోడ్డులను దాటే ప్రయత్నం చేయవద్దు. సమన్వయంపాటించి, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి కోరారు. కూలిపోయేస్థితిలో ఉన్న ఇండ్లు లో ఉండకుండా సురక్షిత ప్రదేశాలలో ఉండాలని ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలానికి సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి.అవసరమైతేపోలీస్ స్టేషన్స్ అధికారులకు గాని, డైల్ 100 కి గాని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ కు గాని కాల్ 8712670231 చేయాలని మర్రిగూడ ఎస్ ఐ తెలియజేశారు.ప్రజలందరూ సహకరించి, సురక్షితంగా ఉండాలని తెలిపారు.



# మొంథ తుపాన్ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ గత రెండు రోజుల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న మొంథ తుపాన్ మాట్లాడుతూ ఈ విదంగా అన్నారు.వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలిని తెలిపారు.అదేవిధంగా ప్రజలు ఇంట్లో నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలి.ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.తద్వారా దోమలు వ్యాప్తి చెందకుండా ఉండి మలేరియా,డెంగ్యు,టైఫాయిడ్ జ్వరాలు రాకుండా ఉంటుందని పేర్కొన్నారు.ముఖ్యంగా కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి. రైతులు పొలాల గట్ల వెంబడి జాగ్రత వహిస్తూ పాము కాటుకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు.రెండు రోజులకి మించి జ్వరం ఉంటే తప్పని సరిగా దగ్గరలో ఉన్న ఆస్పత్రిని తప్పకుండ సందర్శించాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు మరియు రక్త పరీక్షలు కూడా అందుబాటులో ఉంచడం జరిగింది.కాబట్టి ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని సూచించారు.

# జూబ్లీహిల్స్ నీ అయ్యా జాగీరా..? నవీన్ యాదవ్‌పై నాగు నాయక్ ఫైర్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బెదిరింపు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాతులోతు నాగు నాయక్ తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన ఒక ప్రకటన లో తెలిపారు.నవీన్ యాదవ్ గల్లీ కూడా దాటనియ్యను అంటున్నాడు.. జూబ్లీహిల్స్ నీ అయ్యా జాగీరా..? అని నవీన్ యాదవ్‌ను బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాతులోతు నాగు నాయక్ ప్రశ్నించారు.నేను తలచుకుంటే జూబ్లీహిల్స్ దాటనియ్యను అంటున్నాడు నవీన్ యాదవ్. నేను ఓపెన్‌గా అడుగుతున్నా.. జూబ్లీహిల్స్ నీ అయ్యా జాగీరా..? పోలీసులు ఎక్కడ పోయారు. సుమోటో కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు. నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి. పోలీసులు నవీన్ యాదవ్‌కు సపోర్టు చేస్తున్నారు అని బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాతులోతు నాగు నాయక్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు, అసెంబ్లీకి పోకముందే ఇంత రౌడీయిజం చేస్తున్నారు. వీళ్ల పహిల్వాన్‌లు బస్తీల్లోకి వచ్చి అరాచకం చేస్తారు. ఇక్కడ సీసీ కెమెరాలు పెట్టండి.. గుండాయిజం పెరుగుతుందని ఓ మహిళ ఆందోళన వ్యక్తం చేసింది. కేసీఆర్ అధికారంలో నుంచి పోయినప్పటి నుంచి బస్తీల్లో గుండాయిజం పెరిగిందని ఆమె చెప్పారు. మరి ముఖ్యంగా మహిళలు అభద్రతాభావంతో ఉన్నారు. గుండాగిరి, దౌర్జన్యం పోవాలంటే కారు గుర్తుకు ఓటేయాలి అని బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాతులోతు నాగు నాయక్ పిలుపునిచ్చారు. మాజీ కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్ ఓ వ్యక్తికి ఫోన్ చేసి మీ ఇంట్లో గంజాయి పెట్టి ఉల్టా కేసులు నమోదు చేయిస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఇలా ధమ్కీలు ఇవ్వడం ఎంత వరకు కరెక్ట్. వీళ్లందరు రేపు మన ఇండ్లలో తిండి కాదు పెట్టేది గంజాయి. కేసీఆర్ అందరికి తిండి పెడితే.. వీళ్లు అందరి ఇంట్లో గంజాయి పెట్టి కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. జూబ్లీహిల్స్ ప్రజలంతా నవంబర్ 11వ తేదీన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు వేచి చూస్తున్నారు అని బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాతులోతు నాగు నాయక్ పేర్కొన్నారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..



మండల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వాపురం=ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/29 :భారీ వర్షాలు ఉన్నందున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాలానుసరంగా అశ్వాపురం మండలంలోని అధికారులంతా అప్రమత్తంగా ఉండండి .కరెంటు స్తంభాలు, వైర్లు ముట్టుకోకూడదువాహనాలు నడుపుతున్న వారందరూ జాగ్రత్తలు పాటించాలితహసీల్దార్ మనిధర్ అశ్వాపురం

# మానవత్వం చాటుకున్న మధిర ప్రధాన ప్రెస్ క్లబ్



ప్రయాణికులకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేసిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మొంథా తూఫాను దృష్ట్యా (బుధవారం) తుఫాన్ కారణంగా కాకినాడ పోర్టు నుండి సాయి నగర్ షిరిడి వెళ్లే ఎక్స్ప్రెస్ 2 గంటలపాటు మధిరలో నిలిచిపోయింది ప్రయాణికుల ఇబ్బంది తెలుసుకొని మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు మిరియాల శ్రీనివాసరావు ప్రెస్ అధ్యక్షులు పాగి బాలస్వామి ఉపాధ్యక్షులు సుంకర సీతారాం కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు సహాయ కార్యదర్శులు దుబాసి రాజేష్ ప్రచార కార్యదర్శి వేముల నవీన్ కుమార్ దోసపాటి విజయ్ ఏబీఎన్ గణేష్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల రెడ్డి సిసిఎస్ సత్యనారాయణ కమర్షియల్ ఇన్స్పెక్టర్ రమేష్ సురేష్ కృష్ణ సంజీవిని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సాయి స్థానిక ఆర్యవైశ్య బాధ్యులు సతీష్ జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్ సంజీవిని స్వచ్ఛంద వ్యవస్థాపకులు కోన జగదీష్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు..



పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూబ్లీహిల్స్ షేక్పేట్ డివిజన్ 41 బూత్ పరిధిలో పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్,స్థానిక నాయకులు ఎండి ఇర్ఫాన్, మాణిక్యం,బాల్రాజ్,వెంకటేష్,జిల్లా నాయకులు పరిగి మండలాల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, చౌడాపూర్ మండల పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్,కుల్కచర్ల బీసీ సెల్ అధ్యక్షులు మహేష్ కుమార్,యూత్ అధ్యక్షులు జంగయ్య ముదిరాజ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ వారి విజ్ఞప్తి

## అశ్వాపురం మండల ప్రజలకు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/29మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండండి. ఇప్పటికే మన ఊరు చెరువులు, కుంటలు నిండుకుండాలా ఉన్నాయిచెరువులు మత్తడి పోసే అవకాశం, వాగులు పొంగే పరిస్థితులు ఉన్నాయి.మత్తడి, వాగులు దాటే ప్రయత్నం చేయకండి.. రోడ్డుపై వెళ్ళేటప్పుడు గుంతలు గమనించండి. మీరు క్షేమంగా ఉండాలి . పోలీస్ ఉన్నది మీ కోసమే.అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రండి. మీ రక్షణ మా బాధ్యత. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి ఫోన్ చేయండి. అశోక్ రెడ్డి సీ.ఐ అశ్వాపురం

# ముస్లిం కాలనీ వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలి బిసిపిఎం



మడిపల్లి గోపాలరావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి. ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం కాలనీ, హనుమాన్ కాలనీ ఎంప్లాయిస్ కాలనీల ప్రజలు వర్షాలు వచ్చినా ప్రతిసారి తాము తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వరద నీరు తమ ఇళ్లల్లోకి ప్రవహిస్తుందని రోడ్లు ఇల్లు వర్షపు నీటితో నిండిపోయి ఇంట్లో నివసించడానికి అవకాశం లేక తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నామని తమ ఇళ్లల్లోకి పాములు తేళ్లు వస్తున్నాయని వరద ముంపుకు పదేపదే గురవుతున్నామని ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకి ప్రజాప్రతినిధులకు తెలియజేసిన ఉపయోగం లేకుండా పోయిందని ఈరోజు వర్షపు నీటితో మునిగిపోయిన కాలునీ ప్రజలను పరామర్శించి సమస్యలు పరిశీలించడం కోసం వెళ్లిన సిపిఎం బృందం ముందు తమ ఆవేదనను కాలనీవాసులు తెలియజేశారు. విషయాన్ని వెంటనే సిపిఎం నాయకులు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పరిశీలన కోసం వచ్చామని కమిషనర్ గారు అందుబాటులో లేరని వచ్చిన అధికారులు తెలియజేయడంతో ఆగ్రహించిన ప్రజలు కమిషనర్ వెంటనే రావాలని తమ సమస్యలను పరిష్కరించాలని వరద నీటితో చిక్కుకున్న మాకు తక్షణం వర్షపు నీరు బయటకు పోవడానికి ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మధిర బివైరా రహదారిపై ఆందోళన నిర్వహించటం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు తీవ్రమైన నిర్లక్ష్యానికి నిలువెత్తు రూపం ఈ ముస్లిం కాలనీ హనుమాన్ కాలనీ ఎంప్లాయిస్ కాలనీ ప్రజల దుస్థితి. వర్షాలకు నీరంతా ఇళ్లల్లోకి ప్రవహించి రోడ్డుకు ఇంటికి డ్రైనేజీ కాలువకు తేడా లేకుండా వరద నీరుతో నిండిపోయాయి అని అన్నారు. ప్రజల పరిస్థితి చాలా దయనీయంగా మారిందని అన్నారు. మోడల్ కాలనీ అని బట్టి విక్రమార్క అంటే అది ఇప్పుడు మురుగు నీటి కాలనీగా మారిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.అని అన్నారు. మా కాలనీని మోడల్ కాలనీగా చేయకపోయినా పర్వాలేదు కానీ మరుగునీరు పోయేటట్లు వర్షపు నీరు బయటకి వెళ్ళేటట్లు కనీస డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి సిసి రోడ్లు నిర్మిస్తే చాలు అని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. నాయకులను అధికారులను అడిగి అడిగి వారి హామీలు విని విని తమకు ఎలాంటి న్యాయం జరగలేదని అందుకే ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారని అన్నారు. ప్రజలు చేసే న్యాయమైన పోరాటానికి సిపిఎం మద్దతు ఉంటుందని వారి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమిస్తామని వారి పట్ల సవతి తల్లి ప్రేమ సరికాదని వెంటనే శాశ్వత పరిష్కారంగా రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీలం నరసింహారావు మందా సైదులు డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య పట్టణ కార్యదర్శి పడకంటి మురళి మరియు ఇతర నాయకులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం ఆందోళన కార్యక్రమం వద్దకు వచ్చిన మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ పట్టణ సీఐ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆందోళన విరమించి ముస్లిం కాలనీ హనుమాన్ కాలనీ ఎంప్లాయిస్ కాలనీలోని వరద నీటితో నష్టపోయిన ప్రాంతాలని పరిశీలించి తక్షణ సహాయక చర్యలను చేపట్టారు. స్పందించిన అధికారులకు సిపిఎం పార్టీ ధన్యవాదాలు తెలియజేసింది.

# మొంథా తుఫాన్ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండండి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం టీ.జే.ఎం.యు స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వలబోజు సుదర్శన చారి మొ%శీ%థా తుఫాన్ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలి.నీటితో నిండిన రహదారులపై ప్రయాణం చేయవద్దు.విద్యుత్ తీగలు,ట్రాన్స్ఫార్మర్ల దగ్గరికి వెళ్లవద్దు పిల్లలను బయటకు వెళ్లనీయకుండా జాగ్రత్త వహించండి. లోతట్టు ప్రదేశాల్లో ఉంటే సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి.చెట్ల కింద,ఓపెన్ ప్రదేశాల్లో నిలబడవద్దు పాత ఇళ్లు,పాత గోడల దగ్గర నివసించే వారు జాగ్రత్తగా ఉండండి.రైతులు పొలాల్లోకి వెళ్ళేముందు పరిస్థితి అంచనా వేసుకోవాలి.వాగులు దాటేటప్పుడు జాగ్రత్త వహించండి.స్థానిక అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించండి.ప్రజల అందరూ సురక్షితంగా ఉండాలి.




# శిథిలావస్థకు చేరిన బస్సు స్టేషన్

పీఎం ఆందోళన, నాయకుల అరెస్ట్ ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 29 / కొత్తగూడెం : శిథిలావస్థకు చేరిన పాత బస్సు స్టేషన్ స్థానంలో తక్షణమే కొత్త భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్సు స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించింది. ఆందోళన అనంతరం నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ఉన్న బస్సు స్టేషన్ భవనం కూలిపోయే ప్రమాదంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. శిథిలావస్థ కారణంగా ఇక్కడ పనిచేసే సిబ్బందికి, ప్రయాణికులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. వర్షం వస్తే భవనం కారుతోందని, పైకప్పు పెచ్చులు ఊడిపోతున్నాయని, గోడలు బీటలు వారుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. శిథిలావస్థకు చేరిన పాత భవనం స్థానంలో వెంటనే కొత్త భవనాన్ని నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.బస్సు స్టేషన్ అభివృద్ధి కోసం సింగరేణి సంస్థ కేటాయించిన పద్నాలుగు కోట్ల రూపాయలు ఎందుకు ఖర్చు పెట్టలేదని లిక్కి బాలరాజు ప్రశ్నించారు. కేటాయించిన నిధులను వెంటనే ఖర్చు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని, జిల్లా కేంద్ర బస్సు స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం నుండి గ్రామాలకు సరైన బస్సు సౌకర్యాలు లేవని, వెంటనే గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. బస్సు స్టేషన్ ఆవరణలో సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయకపోవడం వలన దొంగల బెడద పెరిగిందని, తక్షణమే కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆందోళన అనంతరం సీపీఎం నాయకులు ట్రాఫిక్ ఇన్‌ఛార్జి విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. సమస్య పరిష్కారం కోసం ఆందోళన చేస్తుంటే పోలీసులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని నాయకులు ఖండించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్, నాయకులు వై. వెంకటేశ్వరరావు, జి. రాజారావు, అభిమన్యు, జలాల్, సతీష్, సలీం, రాములు, సంధ్య, రఘు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కుల్కచర్ల ఎస్ఐ.రమేష్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల ప్రజలు మొంథ తుపాన్ వల్ల అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి రెండు మండలాల ప్రజలు ఈ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని కుల్కచర్ల ఎస్ఐ.రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పై రెండు మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు రెండు మండల ప్రజలకు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ వర్షాలకు పిల్లలను బయటికి వెళ్లకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని అన్నారు.వాహన చోదకులు ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తతో వెళ్లాలని తెలిపారు.రైతులు పొలాలకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా వెళ్ళాలి.గణేష్ మండపాల దగ్గర కమిటీ సభ్యులు విద్యుత్ తీగల పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. ముఖ్యంగా కూలీ పోయే స్థితిలో ఉన్న పాడుబడ్డ,లేదా శిథిలావస్తకు చేరువైన ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు తరలివెళ్లాలని అన్నారు.అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలో ఉండే ఇండ్లలోకి వర్షపునీరు చేరకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.దీంతో పాటు కొన్ని ప్రాంతాలలో చెరువులు,వాగులు నిండు కుండలాగా మారినావి. చూడడానికి కాని చేపలు పట్టడానికి సరదా కొరకు వెళ్లరాదని,విటన్నిటికి బాధ్యత తల్లిదండ్రులు దృష్టిసారించాలన్నారు.అదేవిధంగా విద్యుత్ స్థంబాల వద్దకు,ఇంట్లో ఎలక్ట్రిక్ వస్తువుల నుంచి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలి అన్నారు.వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు ట్రాన్స్ ఫార్మర్లతో,కరెంటు మోటార్లతో జాగ్రత్త వహించాలని సూచించారు.అత్యవసరమైన పరిస్థితులు ఏర్పడితే పోలీస్ వారికీ లేదా డయల్ 100 నెంబర్ కి కాల్ చేయాలని పేర్కొన్నారు.

# ఘనంగా పుట్టినరోజు వేడుక



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామ వాస్తవ్యులు మోదుగు సామ్యూల్ (లేటు) - లక్ష్మి దంపతుల మనుమడు మోదుగు విజయ్ కుమార్ - ప్రియాంక దంపతుల ముద్దుల కుమారుడు సామ్యూల్ హ్యారి సన్ పుట్టినరోజు వేడుకలు పెద్దనాన్న మోదుగు రాజీవ్ గాంధీ - నిర్మల మరియు వారి మేనత్త దైవ సేవకురాలు సిస్టర్ ప్రసన్న ( నెల్లూరు) ఆధ్వర్యంలో గంపలగూడెం మండల కేంద్రంలో గల అతిధి ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయ కుమార్- ప్రియాంక దంపతుల సహచరులు గంపలగూడెం మండల నాయకులు బంధుమిత్రులు మోదుగు రాజా మోదుగు దానియేలు ప్రభుదాసు సంపత్ కాంతారావు ఏసోబు దర్శి రమేష్ ఇరుగు పుల్లారావు మోదుగు దాసు మోదుగు బాబురావు మహేష్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## డిసెంబర్ 26న ఖమ్మం నగరానికి దండుగా కదులుదాం

బస్తీలు, పల్లెల్లో సిపిఐ వందేళ్ల ఉత్సావాలు ఘనంగా జరపాలిసిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేనిప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 29/ కొత్తగూడెం : సిపిఐ వందేళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరిగే శతవసంతాల ముగింపు బహిరంగ సభకు ప్రతి పల్లె, బస్తీ నుంచి దండుగా కదలాలని, అందుకోసం పార్టీ శ్రేణులు నిరంతరం శ్రమించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో జరిగిన కొత్తగూడెం పట్టణ కౌన్సిల్ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. సిపిఐ శతవసంతాల ఉత్సవాలు కేవలం పార్టీ వేడుకలుగా కాకుండా, ప్రజల ఉద్యమ చరిత్రను గుర్తు చేసే సమయంగా వుండాలని, ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడిన సిపిఐ చరిత్ర నేటితరానికి ఆదర్శనంగా ఉండేలా మండల, గ్రామ స్థాయిలో ఉత్సావాలు నిర్వహించాలని, వందేళ్ల ఉత్సవాలు సిపిఐ ఆలోచనలను, విలువలను కొత్త తరం వరకు తీసుకెళ్లే అవగాహన కార్యక్రమాలుగా మలచాలని సూచించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ డిసెంబర్ 26వరకు పార్టీ శ్రేణులు ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రచారాన్ని విస్తృతం చేయాలని సూచించారు. వందేళ్ల సిపిఐ ఉత్సావాలను వేదికగా చేసుకొని కార్మికులు, కూలీలు, రైతులు, ఉద్యోగులు, యువత, మహిళల సమస్యలపై విస్తృత చర్చలు, సదస్సులు, ర్యాలీల ద్వారా ప్రజా చైతన్యం పెంచాలని సూచించారు. ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో ఎర్రజెండా ఎగురవేయాలని, సిపిఐ శతాబ్ది ఉత్సవాలను ప్రజల పండుగగా మార్చాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సమావేశంలో మర్రి గోపి కృష్ణ, మాచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా నాయకులు కందుల భాస్కర్, వంగ వెంకట్, గెద్దాడు నగేష్, రమణమూర్తి, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొంథ తుపాన్ వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కుల్కచర్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపురం బచ్చిరెడ్డి.కుల్కచర్ల,ప్రజాగొంతుక (ఘంటసాల పెంటయ్య):



ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కుల్కచర్ల మండల ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపురం బచ్చిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మండల ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల కింద,పాడైన భవనాలు కింద,శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ప్రజలు ఉండకుడదని సూచించారు.అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాపార్మర్స్,ముట్టుకోరాదని తెలిపారు.వాగులు,కాలువలు, నదులు,చెరువుల వద్దకు వెళ్ళవద్దని తెలిపారు.ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని,రైతులు పంటలను తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## వర్షాలు పడుతున్న కారణంగా జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



దబ్బుటి శేఖర్ చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బుటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న సందర్భంగా కరెంటు స్తంభాలకు , పాత గోడలకు దూరంగా ఉండాలని రైతులు వరి ధాన్యాన్ని మార్కెట్ లలో ఆరబెట్టిన వడ్లను టార్పిలిన్ కప్పాలని ప్రజలు బయటకు వచ్చినప్పుడు వాహనాలను జాగ్రత్తగా నడపాలని చెరువులు, కుంటలకు దూరంగా ఉండాలని జిల్లా ప్రజలందరికీ పత్రిక ప్రకటనలో తెలియజేస్తున్నారు.

## నేరెళ్లలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన





జగిత్యాల జిల్లా అక్టోబర్ 29 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం, నేరెళ్ల గ్రామంలోని జంబీ గద్దె ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం అత్యంత విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరం నేరెళ్ల గ్రామంలో నిర్వహించిగా గోవిందు పల్లె గ్రామం నుండి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి ఈ శిబిరాన్ని విజయవంతం చేయడం జరిగింది భారతీయ జనతా పార్టీ మరియు నల్లవెల్లి సుజన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల ఆరోగ్యాభివృద్ధి కోసం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో సన్ రైజ్ హాస్పిటల్ వైద్య బృందం సేవలందించింది. గ్రామస్థులకు బీపీ, షుగర్, గుండె, దంత, ఈసీజీతో పాటు అనేక రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, వైద్యులు పరీక్షల అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. శిబిరం సజావుగా కొనసాగగా, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా నల్లవెల్లి సుజన్ రెడ్డి స్వయంగా శిబిరానికి విచ్చేసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూప్రజల ఆరోగ్యం, సురక్షిత జీవనం మా ప్రధాన లక్ష్యం. వైద్య సేవలు ప్రతి గ్రామానికి చేరేలా చేయడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం,అని పేర్కొన్నారు. అలాగే గ్రామ ప్రజల అభినందనల నడుమ ఆయనకు ఘన స్వాగతం లభించింది.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ సుజన్ రెడ్డి నేతృత్వములో గ్రామ ప్రజలకు చేరువగా ఇలాంటి సేవ కార్యక్రమాలు నిర్వహించడం పార్టీకి గర్వకారణం,అని అన్నారు.గ్రామ ప్రజలు సుజన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యలు విని, ఆరోగ్య సేవలు అందించడం ఒక గొప్ప సేవ.మాకు ఇలాంటి నాయకుడు ఉండటం గర్వకారణం.అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సామల మధుకర్, కోల రామన్న, జుంజూరు సంబయ్య, వేముల రమేష్, తీగల తిరుపతి, ఓజ్జల రమేష్, తీగల నరేష్, గుర్రం రోహిత్, సంజయ్, గంగాధరి మధుకర్,వివిధ పార్టీ నాయకులు, గొట్టే సురేష్, అరె తిరుపతి, జాజాల శంకర్, దస రమేష్ చిపిరిశెట్టి శంకర్,పాదం పోషమల్లు, గుర్రం మల్లేష్, గొట్టే శ్రీనివాస్,మామిడిపెల్లి రాజయ్య,గొట్టే గంగరాజాం, గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు ఈ శిబిరం ద్వారా గ్రామ ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడమే కాక, బిజెపి సేవా భావన మరోసారి ప్రతిఫలించింది.



## మణుగూరు.ఓ సామాన్యుడిగా. ప్రజలతో కలిసిపోయి.టీ తాగుతున్న ఎమ్మెల్యే.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/29 ప్రజల్లో ఒకరిగా కలిసిపోయి అందరితో కలిసి స్వయంగా మణుగూరు అంబేద్కర్ సెంటర్లో 'టి 'తాగుతున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇలా ప్రజల్లో మమేకం అవడం ఆయనకు ఆయనే సాటి అంటున్న స్థానికులు ఇలా ప్రజల్లో కలవడం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఎప్పుడు అధికారం ఉన్న లేకపోయినా నిత్యం ప్రజల మధ్యలో తిరుగుతూ ప్రతి కుటుంబంలో ఒక కుటుంబ సభ్యుడిగా కలిసి తిరుగుతూ ఉండే వ్యక్తి పాయం ఆయనకు ఎక్కువగా ప్రజలతోటి మమేకమై ఉండడం సంతోషం నిత్యం పేద మధ్య తరగతి కుటుంబాలతో కలిసి ఉంటారు అందుకే ఆయనను నియోజకవర్గ ప్రజలు అధికారం ఉన్నా లేకపోయినా ఆయనను మర్చిపోరు అందుకే నియోజకవర్గ ప్రజల్లో చిరస్థాయిగా తనదైన ముద్ర వేసుకున్న శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బడుగు బలహీన వర్గాలతో కలిసి నియోజకవర్గం లో నిత్యం ఎవరు ఆహ్వానం ఇచ్చిన తప్పనిసరిగా హాజరవుతారు పాయం అన్ని వర్గాలకు బలాన్ని అందిస్తుంది. జనం కష్టాలను కొంతమేరకైనా తీరుస్తుంది.., ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది



## చౌటుప్పల్ చెరువును సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ చెరువు సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు అనంతరం నాయకులు అధికారులతో స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు,మో%శీ%థా తుపాన్ కారణంగా తెలంగాణ రాష్ట్రంలో రెండు మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అందరు అపమాత్రంగా ఉండి పనిచేయాలని సూచించారు,ప్రస్తుత పరిస్థితిలు తెలుసుకొని పలు సూచనలు చేశారు,అనంతరం చౌటుప్పల్ ఊర చెరువు ను,అలుగు లను పరిశీలించారు,ఈకార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మున్సిపాలిటీ కమిషనర్ గుత్తా వెంకటరాం రెడ్డి,ఇరిగేషన్ ఈ ఈ మనోహర్,డీ ఈ రాజవర్ధన్ రెడ్డి,తహసిల్దార్ మీరా బాయి,మాజీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగుదాల రమేష్ గౌడ్,సి ఐ మన్మథకుమార్,ఆర్ ఐ లు,బాణాల రామ్ రెడ్డి,సుధాకర్ రావు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా గోరింట్ల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కమిటీ రి.నం.500/82 యెక్క నూతన కమిటీ ఎన్నిక శేషగిరి భవన్, కొత్తగూడెం నందు రాష్ట్ర ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ కొమరవెల్లి రవీందర్ మరియు జిల్లా నాయి బ్రాహ్మణులందరి సమక్షంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాష.ఇతర పుర ప్రముఖులు, బిసి సంక్షేమ సంఘం ప్రతినిధులు హాజరయ్యారు.నూతన కమిటీ ఎన్నికలో భాగంగా జిల్లా అధ్యక్షులుగా తూముల సదానందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా రాచకొండ నాగేశ్వరరావు,2012 నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సేవలు అందించిన గోరింట్ల వెంకటేశ్వర రావు(చర్ల) ను వర్కింగ్ ప్రెసిడెంటుగా,గౌరవఅధ్యక్షులుగాతూముల శ్రీనివాస్,మల్లెల నరసింహా రావు ఇతర సభ్యులు వివిధ హోదాలలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ముఖ్య అతిథిగా హాజరైనాకూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ "అందరం ఐక్యంగా ఉండాలని, నిస్వార్థంగా పనిచేసే సామాజికవర్గం నాయి బ్రాహ్మణులని" అన్నారు."నాయి బ్రాహ్మణులందరీ సంక్షేమం దృష్ట్యా ధన్వంతరి నాయిబ్రాహ్మణ సేవా సంఘం సంక్షేమ భవనం కొరకు తన స్వంత నిధుల నుండి రూ. 25,00,000/- ను మంజూరు" చేశానని చెప్పారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్ మాట్లాడుతూ "నాయి బ్రాహ్మణులందరికీ ఫెడరేషన్ ఏర్పాటు కోసం అసెంబ్లీలో మాట్లాడాలని, ముఖ్యమంత్రివర్యుల దృష్టికి కూడా విన్నవించాలని శాసన సభ్యులను, నాయి బ్రాహ్మణులందరీ తరుపున కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి పెద్దఎత్తున నాయి బ్రాహ్మణులు హాజరయ్యారు.





RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం30అక్టోబర్2025

## మహా అన్నదాన, పడిపూజ ఏర్పాట్లను పరిశీలించిన టీజీ ఐడీసీ చైర్మెన్ మువ్వా విజయబాబు స్వామి.

ప్రజా గొంతుక న్యూస్ //ప్రతినిధి అద్దంకి నరసింహారావు సత్తుపల్లి జివిఆర్ పార్క్ ఎదురుగా ఉన్న హరినాత్మక అయ్యప్ప స్వామి ఆలయం నందు జరగబోయే మహా పడిపూజ మహోత్సవ ఏర్పాట్లను తెలంగాణ ఐడిసి చైర్మన్ మొవ్వ విజయబాబు పరిశీలించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భం గా వర్షాభావం దృష్ట్యా స్వాములకు భవానీలకు మరియు భక్తులకు అసౌకర్యం కలగకుండామధ్యాహ్నం 12 గంటలకు అయ్యప్పస్వామి ఆలయం ఎదురుగా మెయిన్ రోడ్ వద్ద ఉన్నటువంటి సాయిబాలాజీ ఫంక్షన్ హాల్ నందు మహా అన్నదానం.రాత్రి మహా పడిపూజ అనంతరం అయ్యప్పస్వామి ఆలయం ఎదురుగా మెయిన్ రోడ్ వద్ద ఉన్నటువంటి సాయిబాలాజీ ఫంక్షన్ హాల్ నందు అల్పాహారం ఏర్పాట్లు చేస్తునట్లు తెలియచేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో అలయ కమిటీ అయ్యప్ప స్వాములు భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి మరియు మువ్వా అభిమానులు పాల్గొనడం జరిగింది.



## విశ్వహిందూ పరిషత్ గోరక్షక ఆధ్వర్యంలో గోమాత పూజలు నిర్వహించడం జరిగింది

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/రాజు జమ్మికుంట మండలంలో గోపాష్టమి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ గో రక్షక్ వారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో గల గోశాలలో గోమాతకు పూజలు నిర్వహించడం జరిగింది గోపాష్టమి అనేది కార్తీకమాసంలో శుక్లపక్షం అష్టమి రోజున జరుపుకునే హిందూ పండుగ ఈరోజున శ్రీకృష్ణుడిని గోమాతను పూజిస్తారు ఈ పండుగ రోజున కృష్ణుడు మొదటిసారిగా గోవులను మేపడం ప్రారంభించాడని అదే రోజు ఇంద్రుడు కురిపించిన వాన నుండి గోకులాన్ని రక్షించడానికి కృష్ణుడు గోవర్ధనగిరిని తన చిటికెన వేలుపై ఎత్తి కాపాడాడు అని పురాణాలలో ఉంది గోపాష్టమి రోజున గోవులను పూజించడం వలన 33 కోట్ల దేవతల ఆశీర్వాదం లభిస్తుందని భక్తుల నమ్మకం అని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు గుండా వరప్రసాద్ కార్యదర్శి పూన మల్లేష్ గోరక్ష ప్రముఖ దేవులపల్లి నవీన్ తిరునగిరి జయకర్ తిరుమల్ల జయేందర్ ప్రతాపరెడ్డి మురికి పూర్ణిమ మామిడాల మనోహర్ ఇమ్మడి భాస్కర్ ఓగ్గు రమేష్ ఏదిలాపురం అశోక్ తదితరులు పాల్గొని గోమాతలకు పూజలు చేసి ఆవులకు పూలదండలతో అలంకరిం గోవులకు దానపెట్టే కార్యక్రమం జరిపారు

## భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

జగిత్యాల జిల్లా అక్టోబర్ 29 ప్రజా గొంతుక న్యూస్ భారీ వర్షాల నేపథ్యంలో పెగడపల్లి మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, రానున్న రెండు మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న



భవనాల్లో ప్రజలు ఉండకుడదు అని సూచించారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాపార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్ద కు వెళ్ళవద్దని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని, రైతులు పంటలను తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముంపు ప్రాంతాలు, వరద ప్రాంతాల్లో ఉన్న దాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తీసుకు వెళ్లాలని రైతన్నలను కోరారు.

## మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది

– రేపాల మదన్మోహన్

చౌటుప్పల్,: (ప్రజా గొంతుక న్యూస్) మహిళలు సర్వతో ముఖ అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని గవర్నర్ లయన్ రేపాల మదన్మోహన్



పేర్కొన్నారు.బుధవారం పట్టణ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవ ఆధ్వర్యంలో మహిళా సాధికారత నేపథ్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నర్ లయన్ రేపాల మదన్మోహన్, స్వామి రామానంద తీర్థ చైర్మన్ ఎన్ కిషోర్ రెడ్డి లు చేతులమీదగా ప్రారంభించారు.ఈసందర్భంగా ఎన్ కిషోర్ రెడ్డిమాట్లాడుతూ.. రామానంద తీర్థ సంస్థ ద్వారా జరుగుతున్న పలు శిక్షణల గురించి వివరించారు.బ్లౌజ్ లు కుట్టడంలో చాలా మెలుకువలు శిక్షణలో నేర్చుకోని.కుటుంబంలో ఆధారపడకుండా స్వావలంబన నైపుణ్యం సాదించాలని,స్త్రీ ఆర్థిక సామాజిక స్వావలంబన మన కలిగి ఉంటుందో ఆ దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. అనేక రంగాలలో మహిళలు సాధికారత సాధించాల్సి ఉందని తెలిపారు.అనంతరం గవర్నర్ లయన్ రేపాల మదన్మోహన్ మాట్లాడుతూ.. చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆఫ్ సేవ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను అభినందించారు.మనిషి జన్మ గురించి గుర్తు చేశారు. పుట్టేటప్పుడు మాంసం ముద్దుగానే ఉంటామని, కాటికి వెళ్లేటప్పుడు అలానే ఉంటామని చేసిన మంచి పనులతోనే గౌరవం విలువ ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరు సేవా భావన అలవర్చుకోవాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థులకు కంటి చూపు మందగిస్తున్నట్లు లయన్స్ క్లబ్ సేవ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా పయనిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ పోలోజి శ్రీనివాస్ చారి, సమస్త చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, క్లబ్ అధ్యక్షులు తిరందాసు జగన్నాథ్, కార్యదర్శి అతహర్ పాషా, కోశాధికారి సిలువేరు మంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, సభ్యులు ఉప్పు ఆంజనేయులు, కొసనం రామిరెడ్డి, అయ్యాడపు ప్రతాపరెడ్డి, చింతల ప్రభాకర్ రెడ్డి,పోలోజు రాజు చారి, శిక్షకురాలు బాలభారతి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో డిపివో ఖమ్మం లత సుడిగాలి పర్యటన

ప్రజాగొంతుక న్యూస్ //ప్రతినిధి అద్దంకి నరసింహ రావు ది:29.10.2025 వ తేదీన మధ్యాహ్నం 02.00 గం.. ల ప్రాంతంలో తల్లాడ మండల పరిధిలో ఉన్న బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, మరియు రామ చంద్రపురం గ్రామాల మధ్య ప్రమాదకరం గా ప్రవహిస్తున్న బిల్లుపాడు




వాగును పరిశీలించారు... ఈ సంధ్బంగా మండల ప్రజానికానిక%శీ% తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితేనే తప్ప బయటకు రావొద్దని, తడి గా ఉన్న కరెంట్ స్తంభాలను తాక వద్దని, శిధిలావస్థలో ఉన్న భవనాలు, ప్రహరీ గోడల వద్ద జాగ్రత్తగా ఉండాలని, చుట్టూ నీరు ఉన్న వారు గ్రామ పంచాయితీ కార్యాలయం ల యందు లేదా రైతు వేదిక లు మరియు ఇతర ప్రభుత్వ భవనాల్లో నివాసం ఉండాలని గ్రామ పంచాయితీ వారు కనీస సౌకర్యాలు అందిస్తారని తెలిపారు.. రైతులు కూడా పొలాల వద్ద మోటార్ వైర్ల తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు... ప్రజలు ఎవరూ కూడా ప్రమాదకరం గా ప్రవహిస్తున్న వాగులు వంకలు, బ్రిడ్జీలు దాటే ప్రయత్నం చేయొద్దని తెలిపారు గ్రామ పంచాయితీ కార్యదర్శులు అందరూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చుస్కోవాలని సూచించారుఈ కార్యక్రమంలో %ఇూా% వెంట ఖమ్మం మరియు కల్లూరు %ఎశ్రీజూశీ% గార్లు, స్థానిక యంపిడివో సురేష్ బాబు గారు , మూడు గ్రామాల కార్యదర్శులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## మొంథా తుపాన్ ప్రభావం తగ్గే వరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తహసీల్దారు మద్దెల రమాదేవి ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ మొంథా తుపాన్ వర్షాభావ పరిస్థితులతో మండల ప్రజలు అప్రమత్తంగా వుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దారు మద్దెల రమాదేవి తెలిపారు.ముఖ్యంగా మొంథా తుపాన్ కారణంగా ఈదురుగాలి ఎక్కువ వీచే అవకాశం ఉన్నందున,పాత పడిన ఇంటిలో పాత గోడల వద్ద ఉండకూడదు,కరెంట్ సంబంధించి పనులు చేయవద్దు కరెంట్ స్తంభాలను తాకకూడదు,చిన్న పిల్లలు బయట ఆడుకోవడానికి వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు వర్షం పడుతున్నపుడు రోడ్డుమీద చెట్ల కింద ఉండకూడదు, శిథిలావస్థలో ఉన్న ఇండ్ల యందు నివాసం



ప్రమాదకరమని విజ్ఞప్తి చేస్తూ సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు,వరద ప్రభావం ఉన్న కాలువులు చెరువుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త ఉండాలని సూచించారు పంచాయతీ కార్యదర్శులు గ్రామ అధికారులు అందుబాటులో ఉంటూ ముంపు ప్రాంతాల గ్రామాలను పర్యవేక్షణా చేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు తూఫాన్ ప్రభావం తగ్గే వరకు రెవిన్యూ పంచాయతీ అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ అవసరమైన చోట సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు దయచేసి అత్యవసర సమయాలలోనే బయటకు వెళ్లాలని ఈ జాగ్రత్తలు పాటించాలని కోరారు.ప్రభుత్వం విద్యార్థులకు సెలవు ప్రకటించడంతో ఈ రెండు రోజులు తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించి బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలలో ఉండాలని మండల ప్రజలకు తెలియజేశారు.

## సత్తుపల్లి మెగా జాబ్ మేళ్ల లో జాబ్ సంపాదించిన యువతీ యువకులకు ఆఫర్ లెటర్స్ అందజేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.

ప్రజాగొంతుక న్యూస్ //ప్రతినిధి. అద్దంకి నరసింహారావు సత్తుపల్లి పట్టణంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా లో వివిధ కంపినీలలో ఉద్యోగ అవకాశం పొందిన యువతీ యువకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా కొంతమంది యువతీయువకులు జాబ్ ఆఫర్ లెటర్స్ అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.నియోజకవర్గంలోని యువతీయువకుల కోసం జాబ్ మేళా పెట్టడం జరిగిందని ఈ జాబ్ ద్వారా సత్తుపల్లి నియోజకవర్గం నుండి 4611మందికి ఉద్యోగాలు



రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. మన పిల్లలు హైదరాబాద్ వెళ్లి జాబ్ కోసం అనేక కంపినీలు తిరుగుతూ ఇబ్బంది పడే పరిస్థితి రాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో మన సత్తుపల్లి లో జాబ్ మేళా పెట్టడం జరిగిందని, హైదరాబాద్ వెళ్లి అక్కడ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతోనే మన సత్తుపల్లికే మీ కోసం 80 కి పైగా కంపినీలను తీసుకురావడం జరిగిందన్నారు. వాటిలో మన నియోజకవర్గ బిడ్డలు ఉద్యోగం సంపాదించడం చాలా చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా జాబ్ మేళా కు సహకరించిన సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేసే అవకాశం రావాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు.జాబ్ మేళా ద్వారా ఉద్యోగం పొందిన యువతీ యువకులకు ఎమ్మెల్యే రాగమయి దయనంద్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జాబ్ ఆఫర్ లెటర్స్ తీసుకున్న యువతీయువకులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.



## భావన నిర్మాణ కార్మిక సెవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్:( ప్రజా గొంతుక న్యూస్) వనస్థలిపురంలో ఉన్నటువంటి రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం కార్యాలయంలో బుధవారం నాడురాష్ట్ర కార్యవర్గము సమావేశమైన చౌటుప్పలు మండల అధ్యక్షునిగా తూప్రాన్ పేట్ గ్రామానికిచెందిన బోజ్జ స్వామి ని ఉపాధ్యక్షుడిగా తాల్లసింగారం గ్రామానికి చెందిన దొనకోండ శంకరయ్య గా ప్రధాన కార్యదర్శిసురకంటి సుధాకర్ రెడ్డి నిగా నియమిస్తూ ఎంపికైన ఈ ముగ్గురికి జాతీయ చైర్మన్ పోలి శెట్టి లక్ష్మయ్య చేతులమిద నియామక ఉత్తర్వులు అందజేశారు ఈ యెక్క సంవేశం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.అనంతయ్య సమక్షమంలో జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక నాయకులు రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ భగవత్ శివగల్ నాగర్ కర్నులు జీల్లా అధ్యక్షులు ముద్దంగుల బాల్ రాజు మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు దండుగుల రాజు ఆదితరా కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## మొంథ తుపాన్ వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 29 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మండల ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల



కింద,పాడైన భవనాలు కింద,శిధిలా వస్థలో ఉన్న భవనాల్లో ప్రజలు ఉండకుడదని సూచించారు.అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాపార్మర్స్,ముట్టుకోరాదని తెలిపారు.వాగులు,కాలువలు, నదులు,చెరువుల వద్దకు వెళ్ళవద్దని తెలిపారు.ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని,రైతులు పంటలను తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో
### పాల్గొన్న వజ్రేష్ యాదవ్,అజయ్ యాదవ్




మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్ టుడే హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను పేద ప్రజలందరికి అందె విధంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నికలో భాగంగా రహమత్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరుతూ జరుగుతున్న ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ పాల్గొన్నారు. వారితో పాటు ఈ ప్రచారానికి మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ యువ నాయకుడు,తోటకూర అజయ్ యాదవ్ లు ఆయనతో కలిసి హాజరయ్యారు. అనంతరం తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ యువ నాయకుడు, కష్టం ఎవరికి వచ్చిన నేనున్నానని వారికి భరోసా ఇచ్చే నాయకుడు నవీన్ కుమార్ యాదవ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించి మీ అభివృద్ధికీ బాటలు వేసుకోండి అన్నారు .ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సుమన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## మొంథా తుపాన్ ప్రభావంతగ్గే వరకు మండలప్రజలుఅప్రమత్తంగాఉండాలి



మధిర తహసీల్దారు రాళ్ళబండి రాంబాబు.ఎంపీడీవో వెంకటేశ్వరరావు ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మొంథా తుపాన్ వర్షాభావ పరిస్థితులతో మండల ప్రజలు అప్రమత్తంగా వుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మధిర తహసీల్దారు రాళ్ళబండి రాంబాబు ఎంపీడీవో వెంకటేశ్వరరావు పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యంగా మొంథా తుపాన్ కారణంగా ఈదురుగాలి ఎక్కువ వీచే అవకాశం ఉన్నందున పాత పడిన ఇంటిలో పాత గోడల వద్ద ఉండకూడదు,కరెంట్ సంబంధించి పనులు చేయవద్దు కరెంట్ స్తంభాలను తాకకూడదు,చిన్న పిల్లలు బయట ఆడుకోవడానికి వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు.వర్షం పడుతున్నపుడు రోడ్డుమీద చెట్ల కింద ఉండకూడదు, శిథిలావస్థలో ఉన్న ఇండ్ల యందు నివాసం ప్రమాదకరమని విజ్ఞప్తి చేస్తూ సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు.వరద ప్రభావం ఉన్న కాలువులు చెరువుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త ఉండాలని సూచించారు,పంచాయతీ కార్యదర్శులు,గ్రామ అధికారులు అందుబాటులో ఉంటూ ముంపు ప్రాంతాల గ్రామాలను పర్యవేక్షణా చేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.తూఫాన్ ప్రభావం తగ్గే వరకు రెవిన్యూ పంచాయతీ అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ అవసరమైన చోట సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు దయచేసి అత్యవసర సమయాలలోనే బయటకు వెళ్లాలని ఈ జాగ్రత్తలు పాటించాలని కోరారు.ప్రభుత్వం విద్యార్థులకు సెలవు ప్రకటించడంతో ఈ రెండు రోజులు తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించి బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలలో ఉండాలని మండల ప్రజలకు తెలియజేశారు.

## మొంథా తుఫానుతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

హాలియా మున్సిపాలిటీ కమీషనర్...... ఎం. రామ దుర్గారెడ్డినల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ :హాలియా:అక్టోబర్:29మొంథా తుఫాను ప్రభావంతో హాలియా పట్టణ పరిధిలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, మూడవ వార్డులోని మదారిగూడెం రోడ్డుపై ఒక పెద్ద వృక్షం కూలిపోయిన విషయం తెలిసిన వెంటనే, హాలియా మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎం. రామదుర్గారెడ్డి సంబంధిత మున్సిపల్ సిబ్బందికి తక్షణ ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ సిబ్బంది చురుకుగా స్పందించి కూలిన వృక్షాన్ని తీయించడం ద్వారా రవాణా సౌకర్యం పునరుద్ధరించబడింది.అదేవిధంగా, తుఫాను కారణంగా ప్రమాదకర స్థితిలో ఉన్న శిథిలావస్థ గృహాలను గుర్తించడానికి వార్డు అధికారులు మరియు బిల్ కలెక్టర్లకు తక్షణ సూచనలు ఇవ్వబడినాయి.ఇలాంటి భవనాలకు నోటీసులు జారీ చేయడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వంటి చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, గాలులు మరియు వర్షాలు కొనసాగుతున్న సమయంలో రోడ్లపైకి రాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి అప్రమతంగా ఉండాలని అని మున్సిపల్ కమిషనర్ సూచించారు.మున్సిపాలిటీకి చెందిన అత్యవసర విభాగాలు సిద్దంగా ఉంచబడి, ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.ప్రజలు ఏదైనా అత్యవసర పరిస్థితి గమనించినపుడు వెంటనే మున్సిపల్ కార్యాలయానికి లేదా సెల్ :9154785939 కి సమాచారం ఇవ్వగలరు.





## భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి చండూరు సిఐ ఆదిరెడ్డి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ, చండూర్): చండూరు రానున్న రెండు రోజుల్లో నుంచి అతి భారీ వర్షాలతో పాటు తీవ్రమైన గాలులు విస్తాయని వాతావరణ శాఖ జారీచేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చండూరు సీఐ ఆదిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, మొంథా తుఫాన్ కారణంగా అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్ళవద్దని.. అలాగే కరెంటు స్తంభాలను, విద్యుత్ వైర్లను, ట్రాన్స్ ఫార్మర్లకు దూరంగా ఉండాలని.. మ్యాన్ హెూల్స్, డ్రైనేజీలను చూసుకొని నడవాలని ఉధృతంగా ప్రవహించే చెరువులు వాగుల వద్దకు వెళ్లకూడదని అదేవిధంగా పాత గోడలు, ఇండ్లు కూలిపోయే స్థితిలో ఉన్న వాటిలో వెంటనే ఖాళీ చేసి సురక్షితమైన ప్రాంతంలో ఉండాలని.వ్యవసాయ క్షేత్రాల వద్దకు వెళ్లే క్రమంలో విష సర్పాలతో జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు.ఎక్కువ లోతు ఉన్న ప్రధాన రహదారుల వద్ద నీరు ప్రవహిస్తే వాహనదారులు, ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని, మాకు వెంటనే సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. ఎట్టి పరిస్థితుల్లో చిన్నపిల్లలను బయటకి పంపరాదని ఆయన ప్రజలకు సూచించారు. అత్యవసర పరిస్థితులలో సంబంధిత అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.

## నిడమనూరు ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన.హిమబిందు



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:29నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండల ఎంపీడీఓగా హిమబిందుబుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగాఎంపీడీఓ కార్యాలయంలో కార్యక్రమంలో సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు,అటెండర్లు హిమబిందుకు ఘన స్వాగతం పలికారు.

## చెన్నారావుపేట మండల ప్రజలకు విజ్ఞప్తి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 29 అక్టోబర్ 2025 చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లిపోలీస్ వారి విజ్ఞప్తి మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండండి...ఇప్పటికే మన ఊరు చెరువులు, కుంటలు నిండుకుండాలా ఉన్నాయి ...చెరువులు మత్తడి పొసే అవకాశం, వాగులు పొంగే పరిస్థితులు ఉన్నాయి... మత్తడి, వాగులు దాటే ప్రయత్నం చేయకండి... రోడ్డుపై వెళ్ళేటప్పుడు గుంతలు గమనించండి... మీరు క్షేమంగా ఉండాలి ... పోలీస్ ఉన్నది మీ కోసమే... అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రండి... మీ రక్షణ మా బాధ్యత... అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి ఫోన్ ??చేయండి...

రాజేష్ రెడ్డి
ఎస్. ఐ. చెన్నారావుపేట.

## నిందితులకు సంవత్సరం జైలు శిక్ష అమలు

వలిగొండ అక్టోబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని నరసాపురం గ్రామానికి చెందిన ఒక మహిళపై దాడి చేసి గాయపరిచారని ఫిర్యాదు మేరకు2019లో వలిగొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కావడంతో అప్పటి ఎస్సై శివ నాగ ప్రసాద్ ఆధారాలతో కేసు నమోదు చేయడం జరిగింది నర్సాపురం గ్రామానికి చెందిన కావటిమహేష్ కావటి నరేష్ కావట్టి శివ ఏనుగుల ఉప్పలయ్య జక్కుల రామకృష్ణ కావటి సుదర్శన్ వారిపై బుధవారం రామన్నపేట అదన్నపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్ శిరీష నిందితులకు ఒక సంవత్సరం జైలు శిక్షతోపాటు 500 రూపాయల జరిమానా విధించడం జరిగింది ఈ కేసులో ఏపిపి వెంకట్ అవినాష్ సమర్థంగా వాదించారు కేసు విజయవంతంగా పూర్తి కావడంలో సహకరించిన సిడిఓ ఏ రామాచారి పిసి 3060 వలిగొండ పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు

## చెన్నారావుపేట మండల ప్రజలకు విజ్ఞప్తి



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 29 అక్టోబర్ 2025.బంగాళాఖాతంలో మోంథా తుఫాన్ నేపథ్యంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న .- మోంథా తుఫాన్ వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపట్ల చెన్నారావుపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న కోరారు.- పాత ఇళ్లలో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు.- వాగులు,చెరువులు,లోతట్టు ప్రాంతాలు,కల్వర్టులు వంటి ప్రాంతాలకు ప్రజలు వెళ్ళకూడదు అని సూచించారు.- అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి ప్రజలు బయటికి రాకూడదని,- ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కోరారు.రైతన్నలు జర భద్రం. రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ తడిచిన చేతులతో తాకకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లరాదు..

## బిఆర్ ఎస్వి విద్యార్థి నాయకుల
### ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముట్టడి




ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట/ ప్రతినిధి/రాజు జమ్మికుంట నుండి వంద మంది విద్యార్థులు హలో విద్యార్థి చలో కలెక్టరేట్ విద్యార్థులు ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని జిల్లా వ్యాప్తంగా 800 మంది విద్యార్థులతో కలెక్టరేట్ ముట్టడి చేయడం జరిగినది ముట్టడిలో భాగంగా పోలీసులకు విద్యార్థి నాయకులకు విద్యార్థులతో తోపులాట జరిగినది కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వెంటనే విడుదల చేయాలని చెప్పేసి విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం జరిగినది సిటీ పోలీస్ స్టేషన్ ట్రైనింగ్ సెంటర్ కి తరలించడం జరిగినది మీరు ఎన్ని అక్రమ అరెస్టులు కేసులు చేసిన విద్యార్థులకు ఇచ్చిన హామీలు మరియు ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి లేనియెడల మరో ధర్నాలు రాస్తారోకోలు చేయడనికైనా సిద్ధం హెచ్చరించడం జరిగినది మరియు :ఈ కార్యక్రమంలో జమ్మికుంట బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్ ఆవుల తిరుపతి జవాజీ అనిల్ వొల్లాల శ్రీకాంత్ నల్లగాష హరీష్ యాదవ్,చింతల కౌశిక్, వెనిశెట్టి నాగరాజు నరింఢ్ల శివ భాస్కర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## సామాజిక సేవలో డాక్టరేట్ అందుకున్న అంబాల
### ప్రభాకర్ (ప్రభు) ఘన సన్మానం




ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు ఇటీవల తమిళనాడు హెూసూర్ లో జరిగిన ‘ ఏషియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ’ నుండి డాక్టరేట్ అవార్డును అందుకున్న డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)ను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ మాలతి అధ్యాపకులు శాలువ కప్పి ఘనంగాసన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాలతి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో చదువుతోపాటు క్రీడా, కళలు, అంకితభావంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గం (పే బ్యాక్ టు ద సొసైటీ) నినాదంతో సమాజ సేవ చేసి ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ అవార్డును పొందడం అభినందనీయమని అన్నారు, ఈ అవార్డు రావడం మరింత బాధ్యతను పెంచిందని దానికి అనుకూలంగా ఆపదలో ఉన్న నిరుపేదలకు అండగా నిలవాలని కోరారు..సూపరింటెండెంట్ సురేష్,సీనియర్ ఫ్యాకల్టీ వెంకటేశ్వర్లు, శంకరయ్య,రాధిక,సమత పద్మజ,వసుమతి,కళ్యాణి,మస్రత్, చైతన్య,ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు...

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం30అక్టోబర్2025

# కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన 100



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/29 బిఆర్ఎస్ కుటుంబాలు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక పినపాక మండలంభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో గల జివిఆర్. ఫంక్షన్ హాల్ నందు సీతంపేట గ్రామపంచాయతీ, బోటి గూడెం గ్రామపంచాయతీలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 100 కుటుంబాలు .పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే. మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలో రైతులకు ఋణ మాఫీ, వరి పండించిన రైతులకు రూ.500/- బోనస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 55 వేల ఉద్యోగాలు భర్తీ, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య పథకం 5లక్షల నుండి 10 లక్షలకు పెంపు, మహిళా సంఘాలకు రుణాలు, గ్యాస్ సబ్సిడీ, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరు లాంటి మహోత్తరమైన పథకాలు చేపట్టడం జరిగిందన్నారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గ వ్యాప్తిగా బిఆర్ఎస్ కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్థాపించినప్పటి నుండి మీ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై మరియు మన నియోజకవర్గానికి మీరు అందిస్తున్న అద్భుత పాలన ఉప్పాక గ్రామపంచాయతీ నడుపుతున్నటువంటి తీరును చూసి మీతో నడవాలని నిర్ణయం చేసుకోవడం జరిగింది. కావున

# రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం



ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి /రాజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో, నవంబర్ 14న జరగనున్న బాలల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులు అందజేయనున్నట్లు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు.ఈ అవార్డులు రాష్ట్రవ్యాప్తంగా 14 సంవత్సరాల వయస్సు గల ప్రతిభావంతులైన విద్యార్థులకు 33 విభాగాల్లో ప్రదానం చేయనున్నారు. దరఖాస్తు చేసుకోగల రంగాలు: దేశభక్తి పాటలు, భరతనాట్యం, గిటార్, కీబోర్డు, ఫ్లూట్, పర్వతారోహణ, యోగా, చిత్రలేఖనం, కార్టూన్స్, కవిత్వం, జానపద నృత్యం, జానపద పాటలు, మిమిక్రీ, మ్యాజిక్, సైకిలింగ్, వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్, చెస్, ఫుట్‌బాల్, రన్నింగ్, జాతీయ సమైక్యత శిబిరం, కరాటే, కూచిపూడి, కోలాటం, తబలా, బతుకమ్మ, స్విమ్మింగ్, బాస్కెట్బాల్, స్కేటింగ్, టెన్నిస్, అర్చరీ తదితర విభాగాలు.విద్యార్థులు తమ వద్ద ఉన్న మెరిట్ సర్టిఫికెట్లు, బయోడేటా, ఫోటో జతచేసి దరఖాస్తు చేసుకోవచ్చు.దరఖాస్తుల చివరి తేదీ: నవంబర్ 5, 2025 సాయంత్రం 5 గంటల వరకు.దరఖాస్తు పంపవలసిన చిరునామా:వలస సుభాష్ చంద్రబోస్,రాష్ట్ర అధ్యక్షులు, బాలల హక్కుల ప్రజా వేదికఇంటి నం. 2-92, గ్రామం కూరెల్ల, మండలం కోహెడ,జిల్లా సిద్దిపేట %-% 505473.ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వలస సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చారు.




# ఆయిల్ ఫాం సాగు పై రైతులకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజాగొంతుక. న్యూస్. కామారెడ్డి. ఉద్యాన , పట్టుపరిశ్రమ శాఖ హిందూస్తాన్ యూనిలివర్ ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన సదస్సు ను బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ %రాజు% ఆదేశాల మేరకు ప్రతి వ్యవసాయ ప్రాథమిక సంఘానికి 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యం ఇవ్వడం జరిగిందని, ఆయిల్ పామ్ పంట సాగు, నాటడం, చీడపీడల నివారణ చర్యలు , మార్కెటింగ్ గురించి ప్రతి ఒక్కు అంశం పై అవగాహన కలిగి ఉండాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అన్నారు.ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయ వనరుగా మారుతుందని,దీనిని శాస్త్రీయ పద్ధతుల్లో చేపట్టాలని సూచించారు. అలాగే, ఈ రంగంలో ప్రభుత్వం, సహకార సంఘాలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమం లో ఆయిల్ పామ్ పంట యొక్క ఆర్థిక ప్రాధాన్యత, సాగు పద్ధతులు, నీటి వినియోగం, వాతావరణ అనుకూలత, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, మార్కెట్ అవకాశాల పై సంబంధిత అధికారులు విశదీకరించారు.ఓ ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి %డి% మోహన్ రెడ్డి, జిల్లా కోపరేటివ్ అధికారి రామ్మోహన్, %రాజు% కార్యదర్శులు, వ్యవసాయ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన, ఉద్యాన విస్తరణ అధికారులు, ఆయిల్ పామ్ ప్రతినిధులు, డ్రిప్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరం పై మెరుపు దాడి

ప్రజా గొంతుక అక్టోబర్ 29 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి మండలం మాదారం గ్రామం లో నమ్మదగిన సమాచారంతో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న వ్యక్తుల నుండి 5,150 రూపాయలు నగదును ఒక సెల్ ఫోన్ స్వాధీనపరుచుకుని ఐదుగురు మహిళలు,ఒక మగ వ్యక్తి పై స్థానిక ఎస్సై మధు ప్రసాద్ కేసు నమోదు చేయడం జరిగింది.



# నాగార్జున రెడ్డి ని ఘనంగా సన్మానించిన టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆర్డీవో శ్రీనివాసులు ఏర్పాటు చేసిన మండాడి నాగార్జున రెడ్డి సన్మాన కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని మండాడి నాగార్జున రెడ్డి పూలమాలతో సత్కరించి శాలువాతో సన్మానించారు.హుజూర్ నగర్ తహశీల్దార్ గా నాగార్జున రెడ్డి పనిచేస్తూనే కష్టతరమైన ఎమ్మెల్యే ఎంపీ ఎలక్షన్ బాధ్యతలను సమగ్రంగా నిర్వహిస్తూనే గ్రూప్-1 పరీక్షలకు ప్రిపేర్ అసిస్టెంట్ కమిషనర్ (సిటీఓ) గా సాధించి రెవెన్యూ డిపార్ట్మెంట్ ను వదిలి నూతన పదవి చేపడుతున్న సిటిఓ నాగార్జున రెడ్డి కి ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ షేక్ సైదా, కొత్తపల్లి మధుసూదన్, భీమపంగు వెంకటేశ్వర్లు , బయ్యారపు రవీంద్ర, కొల్లోజు నాగేంద్ర చారి, పెందుర్తి సతీష్, గోరంట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# సామాన్యుడిగా ప్రజలతో కలిసిపోయి టీ తాగుతున్న ఎమ్మెల్యే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/29 ప్రజల్లో ఒకరిగా కలిసిపోయి అందరితో కలిసి స్వయంగా మణుగూరు అంబేద్కర్ సెంటర్లో 'టీ 'తాగుతున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇలా ప్రజల్లో మమేకం అవడం ఆయనకు ఆయనే సాటి అంటున్న స్థానికులు ఇలా ప్రజల్లో కలవడం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఎప్పుడు అధికారం ఉన్న లేకపోయినా నిత్యం ప్రజల మధ్యలో తిరుగుతూ ప్రతి కుటుంబంలో ఒక కుటుంబ సభ్యుడిగా కలిసి తిరుగుతూ ఉండే వ్యక్తి పాయం ఆయనకు ఎక్కువగా ప్రజలతోటి మమేకమై ఉండడం సంతోషం నిత్యం పేద మధ్య తరగతి కుటుంబాలతో కలిసి ఉంటారు అందుకే ఆయనను నియోజకవర్గ ప్రజలు అధికారం ఉన్నా లేకపోయినా ఆయనను మర్చిపోరు అందుకే నియోజకవర్గ ప్రజల్లో చిరస్థాయిగా తనదైన ముద్ర వేసుకున్న శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఐదుగు బలహీన వర్గాలతో కలిసి నియోజకవర్గం లో నిత్యం ఎవరు ఆహ్వానం ఇచ్చిన తప్పనిసరిగా హాజరవుతారు పాయం అన్ని వర్గాలకు బలాన్ని అందిస్తుంది. జనం కష్టాలను కొంతమేరకైనా తీరుస్తుంది.., ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు



# మోంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.

భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి భువనగిరి అక్టోబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి మోంథా తుఫాన్ వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపట్ల నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి కోరారుపురాతన ఇళ్లలో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని ఆయనసూచించారు.వాగులు,చెరువులు,లోతట్టు ప్రాంతాలు,కల్వర్టులు వంటి ప్రాంతాలకు ప్రజలు వెళ్ళకూడదు అని అన్నారుఅత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి ప్రజలు బయటికి రాకూడదని,ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కోరారు.రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ తడిసిన చేతులతో తాకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లరాదని జాగ్రత్తగా ఉండాలని కోరారు



# ఉజ్వల కమిటీ తో కలెక్టర్ సమావేశం

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ జిల్లా కలెక్టర్,ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన తన ఛాంబర్ లో జిల్లా ఉజ్వల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకి కొత్తగా 284 ( %రాజు-169/దోమా-33/భూమా%-82) ఉజ్వల కనెక్షన్లు మంజూరి అయ్యాయని తెలిపారు. అర్హత గల లబ్ధిదారులు జిల్లా లో ఉన్న ఎల్‌పిజి డిస్ట్రిబూటర్ వారి కార్యాలయం లో దరఖాస్తులు సమర్పించు కోవలసిందిగా సూచించారు దరఖాస్తులు సమర్పించుటకు తుది గడువు లేదని తెలిపారు . అర్హతగా రేషన్ కార్డ్ వుండి, గ్యాస్ కనెక్షన్ లేని బిపిఎల్ కుటుంబాలకు మాత్రమే ఈ పథకం వర్తించుతుందని , ఈ కనెక్షన్ పొందిన వారికి గ్యాస్ సిలిండర్, మొదటి రీఫిల్ , గ్యాస్ స్టవ్, సురక్ష పైపు, రేగులటర్, ఇన్స్టలేషన్ పూర్తిగా ఉచితంగా అందించబడతాయని తెలిపారు. ఈ సమావేశంలో విక్టర్ , అదనపు కలెక్టర్ , వెంకటేశ్వర్ రావు %జిల్లా% , శ్రీకాంత్ , డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ %డి% సేల్స్ ఆఫీసర్, %దోమా.




# సిజెఐపై దాడిని ఖండిస్తూ నవంబర్ 1న దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నవంబర్ 1న హైదరాబాద్‌లో దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీ నిర్వహించనున్నట్లు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు కార్యక్రమం చేపడుతున్నామని ఎంఎస్సీఎఫ్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ పందింటి నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు కొత్తపల్లి రవి మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టులోనే ప్రధాన న్యాయమూర్తికి రక్షణ లేకపోవడం ఆందోళనకరమని, సనాతన ధర్మం పేరిట జరుగుతున్న అణచివేతలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దాడికి పాల్పడినవారిని, ప్రేరేపించినవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ దాడిని భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, దేశ న్యాయ వ్యవస్థలపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని చెప్పారు. నవంబర్ 1న హైదరాబాద్‌లో తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి చరిత్రాత్మక ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న, కళాకారుల జిల్లా అధ్యక్షుడు కోట వీరస్వామి, మండల ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, ఉపాధ్యక్షుడు దూరే వినోద్, బచ్చలకూరి నవీన్, రాజ మహమ్మద్, పిట్ట శ్రీను, కాశయ్య, మహేష్, మచ్చ వేణు, పిట్ట నాగరాజ్, రాజరత్నం, సిద్ధు, నకరికంటి రవి, బచ్చలకూరి నాగార్జున, అలంపల్లి శేఖర్, కొత్తపల్లి పవన్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ కార్పొరేటర్ శ్రీమతి అనిత యాదగిరి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ చెందిన దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 2కాలనీ లోని నివసిస్తున్న గ్యాదరి తిరుమలేష్ స్వరూప దంపతుల కుమారుడు భాస్కర్ వివాహ వేడుకకు 13వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి దనగల అనిత యాదగిరి వివాహ మహోత్సవంలో పాల్గొని దంపతులను ఆశీర్వదించడం జరిగినది ఇంకా ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపి రాములు దేవేందర్ నగర్ ఫేస్ 2కాలనీ వాస్తవ్యులు, సేవాదాత కుదుర్ల పూర్ణచందర్ ,దేవేంద్ర నగర్ ఫేస్ 2కాలనీ మాజీ అధ్యక్షులు సల్ల నరసింహ యాదవ్, కలకొండ మధుకర్ ,దేవేందర్ ఫేస్ టు కాలనీ యూత్ జనరల్ సెక్రెటరీ బెక్కం శివ, నానాజీ, మల్లేశ్ పటేల్,సైరా యూత్ సభ్యులు కాలనీ మహిళలు యువకులు పుర ప్రముఖులు వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలకు పాల్పడిన జూనియర్ పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్



– అవినీతిపై కలెక్టర్ కోయ శ్రీ హర్ష కఠిన చర్య

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అక్రమాలకు పాల్పడిన జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఎం. తిరుపతిని విధుల నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వారధి సొసైటీ ద్వారా ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న తిరుపతి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ స్వయంగా విచారణ జరిపి ఆరోపణలు నిజమని తేల్చారు. దీనితో ఆయనపై తక్షణమే సేవలను రద్దు చేస్తూ చర్యలు తీసుకున్నారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎటువంటి అక్రమాలు, అవినీతికి తావు ఉండదని, లబ్ధిదారులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు డిసెంబర్ 31 వరకు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం 2025%–%26 విద్యా సంవత్సరానికి సంబంధించి మైనారిటీ విద్యార్థుల కోసం పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల దరఖాస్తు గడువును డిసెంబర్ 31, 2025 వరకు పొడిగించామని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జే. రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న అర్హులైన మైనారిటీ విద్యార్థులు తమ అర్హతలను బట్టి ఉపకార వేతనాలకు %ష్ట్రజూం:7/వశ్రీఖఅస్త్రుఖువజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో ఫ్రెష్ లేదా రెన్యువల్ దరఖాస్తులు డిసెంబర్ 31 లోపు సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. విద్యార్థులందరికీ ఈ సమాచారం చేరేలా, వారు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ మరియు ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని ఆయన సూచించారు. స్కాలర్‌షిప్‌ల మంజూరులో ఏవైనా ఆలస్యం తలెత్తకుండా సమయానికి దరఖాస్తులు పూర్తి చేయాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

# మొంథా తుఫాను కారణంగా పాఠశాలలకు గురువారం సెలవు



వెంకటాపురం అక్టోబర్ (29) ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వ్యాప్తంగా మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు కలెక్టర్ దివాకర టీఎస్ సెలవు ప్రకటించారు. ఈ మేరకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఈదురు గాలులు, ఏకధాటిగా వర్షం కురుస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురి కాకుండా ముందస్తుగా పాఠశాలకు సెలవు ప్రకటించినట్లు తెలిపారు.

# నవంబర్ 3 నుంచి 11 వరకు పెద్దపల్లి జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కలెక్టర్ కోయశ్రీహర్ష






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పంచాయతీ శాఖ పనితీరుపై అధికారులు, ఎంపీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయరాదని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నవంబర్ 3 నుంచి 11 వరకు జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించాలని, చెత్త ఎక్కడా ఉండకూడదని సూచించారు. ప్రతి ఇంటి చెత్త సేకరణకు షెడ్యూల్ పాటించాలని, నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, పిచ్చి మొక్కలు, పొదలు, కాల్వల చెత్త తొలగించాలని సూచించారు. పాఠశాలలు, ఆసుపత్రులు, పంచాయతీ కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. ట్రాక్టర్లను సమర్థంగా వినియోగించుకోవాలని, గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనపడేలా పని చేయాలని ఆదేశించారు. పన్ను వసూళ్లలో నవంబర్ 7 నాటికి 60 శాతం పూర్తి చేయాలని, తడి చెత్త, పొడి చెత్త వేరు సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. త్రాగునీటి సరఫరాలో లోపాలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, ఎంపీవోలు, అధికారులు పాల్గొన్నారు.

# కవిత శీర్షిక

కోడిపుంజు పై కవిత్వం



కోడిపుంజు కొక్కరో..కో.. అని తెల్లవారుజామున తన గొంతు ఎత్తి రాగమై కూసెను!!

ఆ రాగము విని అమ్మలు అక్కలు అన్నలు నిద్రలో లేచిరి!!

అక్కమ్మలందరు కోడి రాగమై కూత కూసినప్పుడు కలికుండ కాడికి వెళ్లి అన్న పరబ్రహ్మ స్వరూపం వండిరి!!

అన్నలందరూ లేచి కాడెద్దుల కాడికి వెళ్లి గోపెమ్మలను తిసి గోమాతలు పాలు పిండిరి!!

తూర్పు దిక్కున సూర్యుడు ఉదయించినప్పుడు ఇల్లు కడప మీద సూర్యుని కిరణాలు పడినప్పుడు ఆ కిరణాలే సమయానికి గడియారంగా చేసుకొనిరి !!

ఆ సూర్యుని కిరణాలే సమయాన్ని గడియారం గా చేసుకొని అక్కలు అన్నలు తమ పొలము పనులకు బాట పట్టిరి!!

ఆ సూర్యుని కిరణాలే నీడను ప్రతిబింబంగా చేసుకొని తన భర్తను కడేద్దులు గెడము కట్టుకొని పొలానికి పొమ్మన్నది!!

ఈ విశ్వ ప్రపంచంలో మానవళి జీవరాశులకు అంతర్గత లోకి మిగిన బంగారం కరగదట!!

ఈ బంగారాన్ని అంతర్గత లోకి మింగి కరిగించె మంచి సుగుణము గల కోడిపుంజు!!

కవిత రచన:బంట్రోతు రామాంజ నేయులు ఎంఏ,ఎంఏ, బి ఎడ్,

సద్దలోనిపల్లి గ్రామం,మల్దకల్ మం, జోగులాంబ గద్వాల జిల్లా.



# 33వ వార్డు పరిరక్షణకు కృషి: మీలా వంశీ స్వాతి

ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 29)సూర్యాపేట:33వ వార్డు పరిరక్షణకు కృషి చేస్తానని వార్డు బిఆర్ ఎస్ అధ్యక్షుడు మీలా వంశీ స్వాతి అన్నారు. జిల్లా కేంద్రంలోని 33వ వార్డు లోని శ్రీరామ్ నగర్, విద్యానగర్ లో బుధవారం ఎడతెరిపి లేకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు కురుస్తున్న మొంథా తుఫాను ప్రభావం వలన డ్రైనేజీ కాలువల్లో, తట్టుకుపోయిన చెత్త, వీధుల్లో నిలిచిపోయిన వర్షం నీటిని ప్రజలు ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని అన్ని డ్రైనేజీ కాలువలను పరిశీలించి మున్సిపాలిటీ సిబ్బంది సహకారంతో కృషి చేసి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా వార్డు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుఫాను కారణంగా ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే తమ దృష్టికి తీసుకొస్తే మున్సిపాలిటీ అధికారుల సహకారంతో వార్డు ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని మీలా వంశీ స్వాతి తెలిపారు .

# తుపాన్ ప్రభావం తగ్గే వరకు

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య. ప్రజా గొంతుక ప్రతినిధి పోలేమల్లయ్య మర్రిగూడ: మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలంలో ఎడతెరి పి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల టిడిపి పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజులు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా గా ఉండాలని కోరారు. ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల కింద పాడిన భవనాల కింద ప్రహరి గోడల దగ్గర పాడైన ఇండ్లలో శిథిలావస్థలో ఉన్న ఇండ్ల యందు నివాసం ప్రమాదకరమని సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు. ఇంట్లో ఎలక్ట్రికల్ వస్తువుల నుంచి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అలాగే వ్యవసాయ రైతన్నలు పనులకు వెళ్లే రైతులు కరెంటు మోటార్ల వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్తంభాలు ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదని తెలిపారు. వాగులు, నదులు, చెరువులు ,రిజర్వాయర్ల వద్దకు వెళ్ళవద్దని తెలిపారు. అత్యవసరమైతే తప్ప ఇంట్లో నుండి ప్రజలు బయటకు రాకూడదని, అదేవిధంగా చిన్నపిల్లలు బయటికి ఆడుకోవడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త చూసుకోవాలని కోరారు. రైతుల పండించిన పంటను తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ముప్పు ప్రాంతాలలో ఉన్న వరద ప్రాంతాల్లో ఉన్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తీసుకెళ్లాలని కోరారు.

# తుపాన్ ప్రభావం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




జగిత్యాల జిల్లా అక్టోబర్ 29 ప్రజా గొంతుక న్యూస్ మొంథా తుపాన్ వర్షాభావ పరిస్థితులతో మండల ప్రజలు అప్రమత్తంగా వుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దారు మహమ్మద్ అబ్దుల్ మజీద్ తెలిపారు.ముఖ్యంగా మొంథా తుపాన్ కారణంగా ఈదురుగాలి ఎక్కువ వీచే అవకాశం ఉన్నందున కరెంట్ సంబంధించి పనులు చేయవద్దు కరెంట్ స్తంభాలను తాకకూడదు వర్షం పడుతున్నపుడు రోడ్డుమీద చెట్ల కింద ఉండకూడదు, శిథిలావస్థలో ఉన్న ఇండ్ల యందు నివాసం ప్రమాదకరమని విజ్ఞప్తి చేస్తూ సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు,వరద ప్రభావం ఉన్న కాలువులు చెరువుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త ఉండాలని సూచించారు పంచాయతీ కార్యదర్శులు గ్రామ అధికారులు అందుబాటులో ఉంటూ ముంపు ప్రాంతాల గ్రామాలను పర్యవేక్షణా చేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు తూఫాన్ ప్రభావం తగ్గే వరకు రెవిన్యూ పంచాయతీ అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ అవసరమైన చోట సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు అత్యవసర సమయాలలోనే బయటకు వెళ్లాలని కోరారు తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించి బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలలో ఉండాలని మండల ప్రజలకు తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం30అక్టోబర్2025




# భీమిరెడ్డి నరసింహారెడ్డి పోరాట ఫలితమే శ్రీరాంసాగర్ రెండవ దశ సాధన.

ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ప్రజా గొంతుక న్యూస్,(అక్టోబర్ 29)సూర్యాపేట:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కృష్ణ గోదావరి నది జలాల అనుసంధానకర్త భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత సామాజిక న్యాయ రథసారథి విప్లవాల ఎర్ర సూర్యుడు కరివిరాల కొత్తగూడెం ఎర్రజెండా ముద్దుబిడ్డ శ్రీరాంసాగర్ రెండవ దశ సాధన సాధించిన పోరాటాల భీముడు ఎం సి పి ఐ (యు) పోలిటి బ్యూరో సభ్యులు అమర జీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు నామకరణం చేయాలని ఎం సి పి ఐ యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.జిల్లా కేంద్రంలో బుధవారం యంసిపిఐ(యు) సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ ఏపూరి సోమన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ బి.యన్ రెడ్డి సాయుధ పోరాటం నుండి మొదలుకొని రెండు పర్యాయాలు శాసనసభ్యునిగా, మూడు పర్యాయాలు పార్లమెంటు సభ్యునిగా 25 సంవత్సరాలు ప్రజా ప్రతినిధిగా ఎన్నికై చట్టసభలలో ప్రజల పక్షాన ప్రాతినిధ్యం వహించి తన యొక్క కంచు కంఠాన్ని అసెంబ్లీ పార్లమెంటులో వినిపించి ప్రజలకు సాగునీరు తాగునీరు అందించాలని పరితపించి ప్రజా ఉద్యమాలను నిర్మించారని గుర్తు చేశారు. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టించి కాల్వ కోసం బడ్జెట్ కేటాయింపు చేసి కేంద్ర జల వనరుల శాఖ మంత్రి చే కాలువను సర్వే చేయించి అధికారులతో చర్చలు జరిపి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 1996 మార్చి ఆరో తారీఖున ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మిర్యాలగూడ ఎంపీగా ఉన్న బి.యన్.రెడ్డి స్వయంగా దగ్గర ఉండి తుంగతుర్తి నియోజకవర్గ తిరుమలగిరి మండల ప్రగతి నగర్ పనిగిరి వద్ద స్వయంగా దగ్గర ఉండి కాలువకు శంకుస్థాపన చేయించిన వీరుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి ,1999 సంవత్సరము దామోదర్ రెడ్డి గారు శిలాఫలకం వద్ద రక్త తర్పణం చేశారని వెంకన్న గుర్తు చేశారు ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రులతో నీటిపారుదల శాఖ మంత్రులు కడియం శ్రీహరి ,పొన్నాల లక్ష్మయ్య లతో అనేకసార్లు చర్చలు జరిపి ఉత్తరాలు రాసి మైలారం స్టేజి వద్ద మండుటెండలు సదస్సులు రాస్తారోకోలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి గోదావరి నీరు చూసి తీరుతానని పరితపించి 2008 మే 9 వ తేదీన మరణించారని మే 16న సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన బి.ఎన్.రెడ్డి సంతాప సభలో ఆనాటి హెూంశాఖ మంత్రి జానారెడ్డి గారు మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ప్రభుత్వం తరఫున ఎస్సారెస్పీ కాలువకి బి.యన్ రెడ్డి పేరు పెడతామని ప్రకటించిన విషయం ప్రజలు మర్చిపోలేదని గాదగోని రవి తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేకసార్లు ఉమ్మడి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి కి తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్ కి కాలువకు భీమిరెడ్డి పేరు పెట్టాలని వినతిపత్రాలు ఇవ్వటం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు బి.యన్.రెడ్డి వర్ధంతి సభలో హాజరై అసెంబ్లీలో చర్చించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి శ్రీరామ్ సాగర్ రెండవ కాలువకు భీమిరెడ్డి పేరు పెట్టిస్తానని హామీ ఇచ్చారని వెంకన్న తెలిపారురామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభ కు హాజరైన ముఖ్యమంత్రి తొందరపడి కాలువకు దామోదర్ రెడ్డి పేరు ప్రకటించారని పునర్ ఆలోచించి ఆ ప్రకటనను వెనక్కి తీసుకొని శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి పేరు నామకరణం చేయాలని ప్రభుత్వానికి గాదగోని రవి విజ్ఞప్తి చేశారు . అలాగె సూర్యాపేట జిల్లా కు బి యన్ పేరు పెట్టాలని, ట్యాంక్ బండ్ పై కామ్రేడ్ బి యన్ విగ్రహం పెట్టాలని, హైదరాబాద్ లో బి యన్ స్మారక విజ్ఞాన కేంద్రం నిర్మాణం చేయాలని, తెలంగాణ కే వన్నె తెచ్చిన మహానుభావుడు కామ్రేడ్ బి యన్ పేరు భవిష్యత్ తరాలకు అందించటానికి, పాఠ్యాంశాల లో బి యన్ చరిత్ర చేర్చాలని అపుడు మాత్రమే ఈ ప్రభుత్వంలకు ఒక సార్ధకత ఉంటుంది అని అన్నారు. ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్స్ వల్లెపు ఉపెందర్ రెడ్డి,వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి యస్ కే నజీర్, జిల్లా నాయకులు నల్లూరి రమేష్, లింగం పల్లి రాజు, మారపాక ఉగ్రయ్య, బచ్చు కోటయ్య, లింగం పల్లి ఓంకార్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు



# సాధా బైనామా దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశాలు

– మీ సేవా సర్టిఫికెట్లు నిర్ణీత గడువులో ప్రజలకు అందాలి– పెద్దపల్లి బైపాస్ రోడ్డు, కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం భూ సమస్యల పరిష్కారానికి పట్టిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రెవెన్యూ శాఖ పనితీరు పై అదనపు కలెక్టర్ డి. వేణు సమక్షంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలని ఆదేశించారు. సాధా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులకు పట్టాలు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. 22ఏ రిజిస్టర్‌కు సంబంధించిన వివరాలు ప్రతి మండలంలో ప్రభుత్వ ఆస్తులు, దేవాదాయ, రిజిస్ట్రేషన్ చేయకూడని భూముల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. మీ సేవా ద్వారా ప్రజలు దరఖాస్తు చేసిన సర్టిఫికెట్లు నిర్ణీత గడువులో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ సంబంధిత డెస్క్ పనులను శనివారం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమావేశమై జిల్లాలో జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులలో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ అంశాలపై చర్చించారు. పెద్దపల్లి బైపాస్ రోడ్ సర్వే పనులు, కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి, రామగుండం మారేడు పాక ఆర్ అండ్ ఆర్ కాలనీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య, సురేష్ తహసిల్దార్‌లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయ టెంకాయల వేలం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా ఆదిశేలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 2025– 26 కు సంబంధించిన టెంకాయల వేలం, తలనీలాల వేలం దేవాలయ ఆవరణలో బుధవారం జరిగింది. టెంకాయల వేలం ఒక సంవత్సరానికి గాను మల్దకల్ కు చెందిన ఉప్పరి నరసింహులు తండ్రి అశోక్ రూ .22,59,000 లకు దక్కించు కున్నారు. గత ఏడాది రూ .22,11,111 కాగా రూ. 47, 889 ఆదాయం లభించి నట్లు తెలిపారు. అలాగే బ్రహ్మోత్సవాల సందర్భంగా తలనీలాలు వేలంలో మహ బూబ్నగర్కు చెందిన రామన్ గౌడ్ రూ. 3,17,499 కు దక్కించుకోగా గత ఏడాది రూ. 3,05,000 పోగా ఈసారి 12,499 ఆదాయం లభించింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో సత్య చంద్రారెడ్డి, బీచుపల్లి ఆంజనేయ స్వామి దేవాలయం ఈవో రామన్ గౌడ్, చంద్రశేఖర రావు, దేవాలయ సిబ్బంది వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.




# 30న జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి.ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధన్యాకుల శ్రీకాంత్ వర్మ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:30వ తారీకున జరగబోయే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధన్యాకుల శ్రీకాంత్ వర్మ కోరారు . బుధవారం జిల్లా కేంద్రంలోని 60 అడుగుల రోడ్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇంటర్మీడియట్ ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ డిగ్రీ పీజీ విద్యాసంస్థలు, ప్రభుత్వ యూనివర్సిటీలు 30వ తేదీన బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు బకాయిలు చెల్లించకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు అన్నారు. కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.8 వేల కోట్లకు పైగా ఫీజు బకాయిలు ఉన్నాయని ఎస్ఎఫ్ఐ డిమాండ్ మేరకు విడతల వారీగా ఫీజు బకాయిలను చెల్లిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని ముందుగా 300 కోట్లు దసరాకి ఇస్తామని, 300 కోట్లు దీపావళి కి ఇస్తామని, 600 కోట్లు నవంబర్ మొదటివారం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పి ఒక్క రూపాయి కూడా చెల్లించ లేదన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల పట్ల వివక్షత చూపుతుందన్నారు. పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సరైంది కాదని తక్షణమే ఫీజ్ బకాయిలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు . 30న జరిగే బందుకు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించి విజయవంతం చేయాలనీ వారు కోరారు. కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఐ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పులుసు శ్రవణ్, ఆకారపు సాయి, పొగాకు ప్రవీణ్, కడియం భారత్, మహ్మద్ అవేజ్, రాము తథితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులైన వారికి అన్నదానం చేసిన అమీర్ అలీ ఫౌండేషన్.....





నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:29 కొన్ని రోజులు గా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు రోడ్ల పక్కన ఉన్న షాపుల ముందు పడుకునే నిరాశ్రయులకూ వృద్ధులకి అమీర్ అలి ఫౌండేషన్ అన్నదానం చేయడం జరిగింది మన చుట్టూ పక్కన ఉన్న నిరుపేదలకు నిస్సహాయులకు చేతనైన సహాయం చేసేందుకు యువత ముందుకు రావాలి ఏ స్వార్థం లేకుండా మనం చేసే చిన్న సాయం అయినా మన మనసుకి వెలకట్టలేని సంతృప్తి ఇస్తోంది అని అమీర్ అలీ అన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# అంతరాష్ట్ర దొంగల ముఠా నాయకుడు అరెస్ట్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 29 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లాలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ధరూరు గ్రామంలో తేదీ 13 10 2025 రోజున తెల్లవారుజామున ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలో గల బంగారు, వెండి మరియ నగదును దొంగిలించినారని అని ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేయగా, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ ఎస్సై ఎన్ సధాకర్, మెట్పల్లి ఎస్సై పి కిరణ్ కుమార్, బీర్పూర్ ఎస్సై రాజు, ఏ ఎస్ ఐ ఎం సత్తయ్య మరియు కానిస్టేబుల్ ఎం శ్రీనివాస్, ఏ మోహన్, ఎస్ రమేష్, ఎన్ శ్రీనివాస్, ఎస్ కిరణ్, ఎస్ విశాల్, ప్రణయ్, ఆంజనేయులు, సత్యనారాయణ మరియు సాంకేతిక పరిజ్ఞాన నిపుణులైన మల్లేష్, మహేష్, రాజశేఖర్ లతో స్పెషల్ గా మూడు టీమ్ ఏర్పాటుచేసి నిందితులకు గురించి గాలింపు చర్యలు చేపట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో కొద్దిరోజుల క్రితం ముగ్గురు నిందితులను పట్టుకొని బంగారు ఆభరణాలు రికవరీ చేయడం జరిగింది, నిందితులను జైలు కు పంపడం జరిగినది. ఈ కేసు లో పరారీలో ఉన్న మార్కులే అనిల్ ను పట్టుకోవడం కోసం రూరల్ ఎస్సై ఎన్ సధాకర్ తో పాటు ఎం శ్రీనివాస్, ఏ మోహన్, ఎండి ఉమర్, మహేందర్, ఎన్ శ్రీనివాస్ మరొక టీం ను ఏర్పాటు చేయగా వెతికే క్రమం లో ఈ రోజు చెల్గల్ శివారు లో నమ్మదగిన సమాచారం మేరకు అతన్ని పట్టుకొని నిందితుడి వద్ద నుండి వెండి మరియు బంగారు ఆభరణాలు రికవరీ చేయడం జరిగింది.

# మొంథా తుపాన్ ప్రభావం వైరా మండలప్రజలుఅప్రమత్తంగాఉండాలి



వైరా ఎస్సై పుష్పాల రామారావు ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మొంథా తుపాన్ వర్షాభావ పరిస్థితులతో మండల ప్రజలు అప్రమత్తంగా వుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైరా ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు, ముఖ్యంగా మొంథా తుపాన్ కారణంగా ఈదురుగాలి ఎక్కువ వీచే అవకాశం ఉన్నందున పాత పడిన ఇంటిలో పాత గోడల వద్ద ఉండకూడదు కరెంట్ సంబంధించి పనులు చేయవద్దు కరెంట్ స్తంభాలను తాకకూడదు,చిన్న పిల్లలు బయట ఆడుకోవడానికి వెళ్లకుండా చూసు కోవాలి,వర్షం పడుతున్నపుడు రోడ్డుమీద చెట్ల కింద ఉండకూడదు, శిథిలావస్థలో ఉన్న ఇండ్ల యందు నివాసం ప్రమాదకరమని విజ్ఞప్తి చేస్తూ సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించినారు దయచేసి అత్యవసర సమయాలలోనే బయటకు వెళ్లాలని ఈ జాగ్రత్తలు పాటించి అత్యవసర సహాయాల కొరకు 100కు సదరు నెంబర్ నకు తెలియజేయవలసినదిగా కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు సెలవు ప్రకటించడంతో ఈ రెండు రోజులు తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించి బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలలో ఉండాలని మండల ప్రజలకు తెలియజేశారు.

# తల్లాడఎస్ఐవెంకటకృష్ణ ఆధ్వర్యంలో రింగ్ రోడ్డురహదారికి మరమ్మత్తులు



ప్రజాగొంతుక న్యూస్ //ప్రతినిధి. అద్దంకి నరసింహారావు తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీగా కురిసిన వర్షానికి తల్లాడ రింగ్ రోడ్డు పక్కన ప్రధాన రహదారి భారీగా గుంటల పడి వర్షం నీరు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ తక్షణమే జెసిబి ద్వారా కంకర పోసి నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా పెద్దపెద్ద గుంతలు ఉండటంతో వాటిని పూడ్చివేశారు. వర్షం వస్తే ఈ రహదారిలో వెళ్లాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఎస్ఐ ప్రత్యేక చొరవ తీసుకొని కంకర తెప్పించి గుంటలు పూడ్చి ప్రమాదాలు అరికట్టే మార్గం చేశారు. కానిస్టేబుల్ అజారుద్దీన్ దగ్గర ఉండి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది ఉన్నారు.



## పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం

# ఇవ్వాలి : సిపిఎం డిమాండ్

గరిడేపల్లి మండలంలో పంట నష్టాలను పరిశీలించిన సిపిఎం నాయకులుప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ తాజా వర్షాలు, గాలివానల కారణంగా రైతాంగం తీవ్ర నష్టాలను ఎదుర్కొంటోందని, పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని సిపిఎం మండల కార్యదర్శి కె. యాకూబ్ డిమాండ్ చేశారు.బుధవారం సుభాష్‌నగర్, లక్ష్మీపురం, అబ్బిరెడ్డిగూడెం గ్రామాల పరిసరాల్లో పంటల నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ప్రతి ఖరీఫ్, రబీ సీజన్లో రైతులు కష్టాల్లో కూరుకుపోతున్నారని, అధిక వర్షాలతో పంటలు పాడై రైతులు కోలుకోలేని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు.పంట నష్టం వచ్చినప్పుడు పూర్తిస్థాయిలో పరిహారం అందక రైతులు అప్పుల బారిన పడుతున్నారని, ఎన్నికల సమయంలో "రైతులే రాజులు" అంటూ హామీలు ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు మాటలకే పరిమితమయ్యాయని విమర్శించారు.మొన్నటిదాకా ఎరువులు అందక ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక రేట్లకు కొనాల్సి వచ్చిన రైతులు ఇప్పుడు గాలి, వానలతో మరోసారి దెబ్బతిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతాంగానికి ఎకరాకు ?50,000 చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని, రెండో పంట కోసం విత్తనాలు, ఎరువులు ఎలాంటి షరతులు లేకుండా సప్లై చేయాలని డిమాండ్ చేశారు.పోయిన సంవత్సరం వరదల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ?10,000 మాదిరిగా ఈసారి కూడా తక్షణ సహాయం అందించాలని, రైతులకు పంట బీమా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎం. వీరస్వామి, కొనతం వెంకటరెడ్డి, తండా వెంకన్న, పెండెం సోమయ్య, బుల్లెద్దు వెంకన్న, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు

# జాగ్రత్తగా ఉండాలి: ఎస్ఇ గంగాధర్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో కుండపోతగా కురుస్తున్న అతి భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. గంగాధర్ సూచించారు. ఆయన బుధవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కాబట్టి ప్రతి వినియోగదారుడు జాగ్రత్తలు పాటించి తమ భద్రతను కాపాడుకోవాలని కోరారు.విద్యుత్ భద్రత కోసం పాటించవలసిన సూచనలు ఈ విధంగా పేర్కొన్నారు:వర్షాలు పడుతున్న సమయంలో లేదా తడి ప్రదేశాల్లో తడిగా ఉన్న చేతులతో స్విచ్‌లు, మీటర్లు, ప్లగ్‌లు లేదా వైర్లు తాకరాదు. ఎక్కడైనా తెగిపోయిన విద్యుత్ తీగలు కనిపించినప్పుడు వాటి దగ్గరికి వెళ్లకుండా, వెంటనే మీ సమీప లైన్‌మన్‌కు లేదా 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. తక్కువ ఎత్తులో వెళ్లే విద్యుత్ తీగల కింద వాహనాలు నడపకూడదని, పశువులను తీసుకెళ్లకూడదని హెచ్చరించారు. పిల్లలను విద్యుత్ పరికరాల దగ్గర ఆడనీయకుండా దూరంగా ఉంచాలని సూచించారు.పొలాల్లో లేదా బోర్‌వెల్‌ల వద్ద పనిచేసేటప్పుడు తడి నేలపై నిలబడి విద్యుత్ మోటార్ స్విచ్‌లు ఆన్/ఆఫ్ చేయరాదని తెలిపారు. విద్యుత్ పరికరాల్లో తడినీరు ఉన్నపుడు వాటిని వినియోగం నుండి తొలగించాలన్నారు. అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటిలో మునిగిన విద్యుత్ పరికరాలను తాకరాదని గంగాధర్ సూచించారు. ప్రతి ఒక్కరు ఈ సూచనలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలు నివారించి తమ ప్రాణాలను, ఆస్తులను రక్షించుకోవచ్చని సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు.



# ఓదెల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి! ఎస్సై దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు, గత రెండు రోజులుగా లోయర్ మానేరు డ్యామ్ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు మరియు మిడ్ మానేరు రిజర్వాయర్ నుండి వస్తున్న వరద నీరు డ్యామ్‌లోకి చేరడంతో ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతోందని స్పిల్వే వరద గేట్లు ఎత్తి నీటిని ప్రాజెక్టు దిగువన ఉన్న మానేరు నది పరివాహక ప్రయాణిస్తున్నాయని, గ్రామాల ప్రజలు, రైతులు, రైతు కూలీలు, పశువుల కాపరులు, చేపలు పట్టేవారు, లోతట్టు ప్రాంతాల వారు మానేరు నదిని దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.ఏవైనా ప్రమాదాలు సంభవిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.



# ఘనపూర్ చెరువు కట్టకు గండి..

పట్టించుకోని ప్రభుత్వ ఉన్నత అధికారులు.పెద్ద చెరువు కట్టకు మరమ్మతులు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం. పరిగి నియోజకవర్గం పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య) వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామంలో వరుసగా కురుస్తున్న వానలకు చెరువు కట్ట గండిపడి కూలిపోయే ప్రమాదంగా మారి 25 రోజులు కావస్తున్న ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెట్టినట్లు వ్యవహారిస్తున్నారని పరిగి నియోజకవర్గం పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయానికి ప్రధాన జీవనదారం ఘనపూర్ పెద్ద చెరువు ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రమాదంతో పొంచి ఉందని సూచించారు.వరుసగా కురుస్తున్న వానలకు చెరువు కట్ట గండిపడి కూలిపోయే ప్రమాదంగా ఉన్న ప్రభుత్వ అధికారులు ఇంతవరకు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధికారులు ప్రమాదం జరిగిన తర్వాత వచ్చి పెద్ద చెరువు కట్టకు మరమ్మతులు చేయడం సరికాదని సూచించారు.కట్ట మాత్రం రోజురోజుకి గండి పెద్దగాయి చెరువు కట్ట కూలిపోయి పరిస్థితి ఉంది.సాయంత్రం చెరువు కట్ట దగ్గరికి వెళ్లి సందర్శించడం జరిగింది.అధికారులు ఇప్పటికైనా స్పందించి చెరువు కట్టకు మరమ్మతులు చేయబోతే పెద్ద ఎత్తున గ్రామస్తులతో,రైతులతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.నేడు ఒక్కరోజు ఉదయం వరకు మరమ్మతులు చేయకపోతే కట్ట తెగిపోయే పరిస్థితి ఉంది.యాసంగి పంట రైతులు నష్టపోయే అవకాశం ఉన్నది. చాపల సంఘం చేపల పెంపకం కూడా ముదిరాజ్ సంఘం నష్టపోయే అవకాశం ఉన్నది. దయచేసి అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపాటాలని కోరారు

# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి




రాష్ట్ర నాయకులు అనంత రాజుగౌడ్ డిమాండ్. ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ అక్టోబర్29: మెంతా తుపాన్ ప్రభావంతో గత కొన్ని రోజులుగా కురుస్తున్నా భారీ వర్షాల వల్ల మండల వ్యాప్తంగా వరి, పత్తి పంటలు పాడైపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే పంటనష్టపోయిన రైతులకు నష్ట పరిహారన్ని చెల్లించి వారిని ఆదుకోవాలని మర్రిగూడ మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజుగౌడ్ కోరారు. బుధవారం రోజున అతను స్థానికంగా మాట్లాడుతూ చెమటోడ్చి పండించిన పంట చేతుకోస్తు%శీ%దనుకునే సమయంలో ఇలా అర్ధతరంగా వర్షాల బారిన పడి పంటలు పూర్తిగా పాడైపోవడంతో రైతులు ఎంచేయాలో దిక్కుతోచని పరిస్థితులో ఉన్నారని అన్నారు. రైతులది పంట పండితే గాని డొక్కాడని పరిస్థితులు కావున రైతుల యందు దయఉ%శీ%చి ఇరు ప్రభుత్వాలు సంబంధిత అధికారులతో మండల వ్యాప్తంగా నష్ట పోయిన పంటలను అంచనావేసి రైతులకు నష్టపరిహార%శీ%ను చెల్లించాలని పేర్కొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై పరమేశ్వర్ ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 29) :హనుమకొండ జిల్లా మండలంలో భారీ వర్షాల కారణంగా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని శాయంపేట ఎస్సై పరమేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, రానున్న రెండు మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ప్రజలు ఉండకుడదు అని సూచించారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాఫార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్ద కు వెళ్ళవద్దని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని, రైతులు పంటలను తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముంపు ప్రాంతాలు, వరద ప్రాంతాల్లో ఉన్న దాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తీసుకు వెళ్లాలని రైతన్నలను కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం30అక్టోబర్2025

# అత్యవసరమైతే తప్ప ప్రజలు వర్షానికి బయటకురావొద్దు



వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి.అధ్యక్షులు కర్రె భరత్ కుమార్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల ప్రజలు మొంథా తుపాన్ వల్ల అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి రెండు మండలాల ప్రజలు ఈ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని పరిగి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి. అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పై రెండు మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు రెండు మండల ప్రజలకు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ వర్షాలకు పిల్లలను బయటికి వెళ్లకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని అన్నారు.వాహన చోదకులు ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తతో వెళ్లాలని తెలిపారు.రైతులు పొలాలకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా వెళ్ళాలి.గణేష్ మండపాల దగ్గర కమిటీ సభ్యులు విద్యుత్ తీగల పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. ముఖ్యంగా కూలీ పోయే స్థితిలో ఉన్న పాడుబడ్డ,లేదా శిథిలావస్తకు చేరువైన ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు తరలివెళ్లాలని అన్నారు.అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలో ఉండే ఇండ్లలోకి వర్షపునీరు చేరకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.దీంతో పాటు కొన్ని ప్రాంతాలలో చెరువులు,వాగులు నిండు కుండలాగా మారినావి. చూడడానికి కాని చేపలు పట్టడానికి సరదా కొరకు వెళ్లరాదని,విటన్నిటికి బాధ్యత తల్లిదండ్రులు దృష్టిసారించాలన్నారు.అదేవిధంగా విద్యుత్ స్థంబాల వద్దకు,ఇంట్లో ఎలక్ట్రిక్ వస్తువుల నుంచి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలి అన్నారు.వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు ట్రాన్స్ ఫార్మర్లతో,కరెంటు మోటార్లతో జాగ్రత్త వహించాలని సూచించారు.అత్యవసరమైన పరిస్థితులు ఏర్పడితే పోలీస్ వారికీ లేదా డయల్ 100 నెంబర్ కి కాల్ చేయాలని పేర్కొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి.



ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి..ప్రజాగొంతుక//నర్సాపూర్// అక్టోబర్29//గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో తుపాను ప్రభావం వల్ల కురుస్తున్న వర్షాల కు నర్సాపూర్ నియోజకవర్గంలో వరి ధాన్యం తడిసి నీటిలో కొట్టుకు యాయనీ ,తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నియోజక వర్గంలో నీ పాంబండ,ఖాజీ పేట, సంగాయిపేట, రంగంపేట, చిలిపి చెడు గ్రామాల్లో కోత కోసిన ధాన్యం తడిసి నీట ముంగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆమె అన్నారు.నియోజక వర్గంలో నీ అన్ని మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.రైతుల పంట నష్టాల గణాంకాలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం కలెక్టర్ రాహుల్ రాజ్ తో మాట్లాడి రైతులకు తార్పాలిన్ లు వెంటనే అందజేయాలని ,రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చిన తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కలెక్టర్ ను కోరారు

# విద్యార్థులను ఉన్నతంగాతీర్చిదిద్దాలంటేఉపాధ్యాయులకు సాంకేతికతపై అవగాహన ఎంతైనా అవసరం.



-కలెక్టర్ బి యం సంతోష్ కుమార్ అన్నారు జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా గొంతుక): విద్యార్థులను ఉన్నత%శీ%గా తీర్చిది ద్దాలంటే ఉపాధ్యాయులకు సాంకేతిక పై అవగా హన ఎంతైనా అవసరం మారు తున్న కాలానుగుణంగా ఉపాధ్యాయులు సాంకేతికతపై అవగాహన పెంచుకొని, విద్యార్థు ల్లో నైపుణ్యాలు పెంపొం దేలా పాఠాలు బోధించా ల్సిన అవసరం ఉం దని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అ న్నారు. బుధవారం గద్వాల బాలభవన్ లో విద్యాశాఖకు సంబంధించిన పలు యాప్ లు, వివిధ పోర్టల్ ల గురించి జిల్లాలోని అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు, నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఏఐ, ఇతర టెక్నాలజీని అంది పుచ్చుకోవడంలో ప్రతి ఒక్కరూ ముం దుండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ పనితీరు మెరుగుపడేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ఉపా ధ్యాయులు అందుకు అనుగుణంగా తమ విధులు నిర్వహించాలన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపా ధ్యాయులు ప్రయోగ పూర్వకంగా, వారికి అర్థమయ్యే రీతిలో బోధిం చాలన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మన జిల్లా మెరుగైన స్థానాన్ని పొందేందుకు ఇప్పటికే కార్యాచరణ ప్రణాళిక రూపొం దించినందున, దాని ప్రకారం ముందు కెళ్లాలని ఆదేశించారు. తాను తరచు జిల్లాలోని పలు ప్రభుత్వ విద్యా సంస్థల ను సందర్శిస్తున్నానని, విద్యార్థుల నైపు ణ్యాలు పరిశీలి స్తున్నట్లు తెలిపారు. చాలామంది విద్యార్థులు సరిగ్గా చదవలేక పోతు న్నారని, వారికి అర్థమయ్యే రీతిలో బోధించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కెరీర్ కు ఉపయో గపడేలా పాఠ్యాంశాలు బోధించా లని, ఫలితంగావారిలోనైపుణ్యాలుమెరుగుపడతాయన్నారు. మన రాష్ట్రం విద్యారం గంలో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించేందుకు అభివృద్ధి చెందిన దేశాల్లో విద్యా వ్యవస్థ ఏ విధంగా ఉందో పరిశీలించేందుకు ప్రతి జిల్లా నుంచి ముగ్గురు ఉపాధ్యాయులను ఎంపిక చేసి త్వరలోనే విదేశాలకు పంపు తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పా ఠ్యాంశాలు బోధించడమే కాక వివిధ విద్యా శాఖ కార్యక్రమాలతో ఉపా ధ్యాయు లకు బాధ్యతలు ఎక్కువ గా ఉన్నప్పటికీ అంకిత భావంతో పనిచేయా ల్సిన అవసరం ఉంద న్నారు. విద్యాప రంగా జోగు లాంబ గద్వాల జిల్లా మెరుగైన స్థానంలో ఉండాలంటే ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. అలసత్వం వహించే వారిని ఉపేక్షించేది లేదని, శాఖా పరంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన ప్రధానో పాధ్యాయులహ్యాండ్బుకును కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో కలిసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, సెక్టోరియల్ అధికారులు శాంతిరాజు, హంపయ్య, ఎంఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో హత్య కేసు

## నిందితుడికి జీవిత ఖైదు, 2000 జరిమానా




అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 29)మెదక్ పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతంలో మద్యం మత్తులో జరిగిన గొడవలో జరిగిన హత్య కేసులో నిందితుడు కోసిక విజయ్‌కు జీవిత ఖైదు మరియు రూ.2,000 జరిమానా విధించిందని జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ తెలిపారు.కోసిక విజయ్ (వయసు 20, తండ్రి సాయిలు), విలియమ్స్ మరియు మరో స్నేహితుడు కలిసి మద్యం సేవించి ఆటోలో గాంధీనగర్‌కు వచ్చారు. ఈ సమయంలో విలియమ్స్ తన కుమారుడు జైలుకు వెళ్లడానికి విజయ్ కారణమని ఆరోపిస్తూ వాగ్వాదానికి దిగాడు. వాగ్వాదం తీవ్రరూపం దాల్చి "నిన్ను చంపుతా" అని విలియమ్స్ విజయ్‌ను బెదిరించాడు.గతంలో విలియమ్స్ మరియు అతని కుమారుడు మున్నా కలిసి విజయ్ మరియు అతని బావా రాజుపై దాడి చేసిన ఘటనను గుర్తుచేసుకున్న విజయ్, ఆవేశంతో ఇంట్లో ఉన్న కర్రతో విలియమ్స్ తలపై కొట్టి హత్య చేశాడు.ఈ ఘటనపై అప్పటి దర్యాప్తు అధికారి సీఐ నాగరాజు కేసు నమోదు చేసి, సమగ్ర విచారణ జరిపి సాక్ష్యాధారాలను సేకరించారు. ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ డి. మహేష్ సాక్షులను ప్రవేశపెట్టి, పూర్తి సాక్ష్యాధారాలను సమర్పించారు.విచారణ అనంతరం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి శ్రీమతి జి. నీలిమ నిందితుడు కోసిక విజయ్‌కు జీవిత ఖైదు మరియు రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి. వెంకటేష్ న్యాయపరమైన వాదనలు సమర్థంగా వినిపించారు. అలాగే లైసనింగ్ ఆఫీసర్ ఎస్ఐ బి. విఠల్ మరియు సీడీఓ లు కానిస్టేబుల్ రవీందర్ గౌడ్ రామయ్య, దర్యాప్తు మరియు కోర్టు ప్రక్రియలో సహకారం అందించారు.

# -ఇంటర్మీడియట్ జోగులాంబ గద్వాల జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ



-అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించాలి- ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ ఎం. హృదయరాజు జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా గొంతుక ):ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ గద్వాలను జోగులాంబ ఇంటర్మీడియట్ విద్యాధికారిశ్రీ ఎం. హృదయ రాజు సార్ గారు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందంతో సమావేశం ఏర్పాటు చేసి టీచింగ్ డైరీలు , మార్క్స్ రిజిస్టర్, అధ్యాపకుల హాజ రిజిస్టర్, మరియు విద్యార్థుల రిజిస్టర్లు తనిఖీ చేశారు. అధ్యాపక బృందం అందరూ కూడా సమయపాలన పాటించాలని అధ్యాపకులు విద్యార్థులు ఎఫ్ ఆర్ ఎస్ లో నమోదు కావాలని ఇంటర్మీడియట్ కమిషనర్ సార్ శ్రీకృష్ణ ఆదిత్య సార్ యొక్క ఆదేశాలు తప్పక అందరూ పాటించాలని ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందాన్ని కోరినారు. పబ్లిక్ పరీక్షలు ఈసారి ఫిబ్రవరి ఆఖరి వారంలో ప్రారంభం అవుతున్నాయి అందువల్ల ప్రతి అధ్యాపకుడు త్వరగా సిలబస్ కంప్లీట్ చేసుకోవాలని కోరినారు. యూనిట్ టెస్టులు త్రైమాసిక, షాణ్మాసిక పరీక్షలు విద్యార్థులకు నిర్వహించాలని ఆ పరీక్షల ద్వారా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి పునశ్చరణ తరగతులు తీసుకోవాలని ఆదేశించారు. చెక్ లిస్టులు అధ్యాపకులు తమ యొక్క తరగతి ఇంచార్జెస్ శ్రద్ధగా వాటిని విద్యార్థుల యొక్క వ్యక్తిగత సమాచారాన్ని సబ్జెక్టులు కరెక్ట్ గా ఉన్నాయో లేదో చెక్ చేసుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని ఆదేశించారు. ప్రిన్సిపాల్ శ్రీ వీరన్న సార్ మాట్లాడుతూ అత్యధిక హాజరు శాతాన్ని పెంచడానికి ప్రతిరోజు విద్యార్థులకు ఫోన్లు చేయమని ఆధ్యాపక బృందానికి చెప్పామని వారు కూడా ఫోన్ చేస్తున్నారని తెలిపారు. ఏ జి ఎం సి బండ్ల దేవేందర్ రెడ్డి సార్ మాట్లాడుతూ ప్రతి యూనిట్ టెస్ట్ కు ప్రశ్నపత్రము ప్రింట్ చేసి విద్యార్థులకు అందజేస్తున్నామని అందుకు అధ్యాపక బృందం కూడా సహకరిస్తున్నారని విద్యార్థులకు ఈ యొక్క పరీక్షలు చాలా కఠినంగా నిర్వహిస్తున్నామని వెనుకబడిన విద్యార్థులు గుర్తించే వారికి ప్రత్యేకంగా పునరశ్చరణ తరగతులుతీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపినారు. ఈ సమావేశంలో అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# మల్యాల మండల ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి...




మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి... ప్రజా గొంతుక / మల్యాల అక్టోబర్29 మల్యాల మండలంలోని గ్రామాలలోని చెరువులు, కుంటలు నిండుకుండాలా ఉన్నాయి...చెరువులు మత్తడి పొసే అవకాశం, వాగులు పొంగే పరిస్థితులు ఉన్నాయి...మత్తడి, వాగులు దాటే ప్రయత్నం చేయకండి...రోడ్డుపై వెళ్ళేటప్పుడు గుంతలు గమనించండి... అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రండిఅని స్ ఐ నరేష్ కుమార్ తెలిపారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## నడిగడ్డలో ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారికి వినతి.



-భీమ్ ఆర్మీ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు బల్గేర మోజేష్. జోగులాంబ గద్వాల జిల్లాలోనీ ప్రభుత్వ కార్యాలయంలో వెంటనే ప్రజలకు సమస్యలు పరిష్కారం జరగడంలేదని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రోడ్లు గుంతలమయమై ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పోలీస్ స్టేషన్లో ప్రజలకు సత్వరమే న్యాయం జరగడంలేదని, మట్టి మాఫియా ఇసుకమట్టి మాఫియా జరుగుతుందని, అరికట్టాలని పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి వినతి పత్రం అందజేశారు.

## జిల్లా వ్యాప్తంగా



తుపాన్ ప్రభావం తో నష్టం పోయన వరి, మొక్కజొన్న, పత్తి రైతులను ఆదుకోవాలి- కొరంపల్లి జెన్నారెడ్డి 29/10/2025 సిద్దిపేట జిల్లా //ప్రజాగొంతుక న్యూస్ జిల్లా స్టాప్ రిపోర్టార్ చల్మెడ నర్సింలు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాల కారణంగా నష్టపోయిన వరి, మొక్కజొన్న, పత్తి పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించి తగిన నష్ట పరిహారం అందివ్వాలని మిరుదొడ్డి మండల రైతు సంఘం ఉపాధ్యక్షులు కొరంపల్లి జెన్నారెడ్డి అన్నారు. అదేవిదంగా ఐకేపీ, %ూాజూ% సెంటర్ లలో ఉన్న వరి దాన్యాన్ని తడవకుండా ఉంచడానికి టార్పాలిన్ కవార్లను అందచేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు

## మర్రిగూడ మండల కేంద్రంలో కూలిన ఇల్లు తప్పిన ప్రమాదం.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ అక్టోబర్ 29.) మర్రిగూడ మండల కేంద్రంలో తుఫాన్ ప్రభావంతో మంగళవారం అర్ధరాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి మర్రిగూడమండల కేంద్రానికి చెందిన మహమ్మద్ యూసుఫ్ ఇల్లు కూలిపోయింది. అదృష్టవ శాత్తు ఇల్లు కూలిపోయే సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో నిత్యవసరాలు పూర్తిగా ద్వసం అయ్యాయి. ఇంటిని కోల్పోయిన బాధితుడు యూసుఫ్ ప్రభుత్వం వెంటనే స్పందించి తమను ఆదుకోవాలని కోరాడు.



## అచ్చంపేటలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి బీజేపీ నేత మండికారి బాలాజీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తుఫాన్ తాకిడితో అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు మండికారి బాలాజీ తెలిపారు. ముఖ్యంగా చంద్రవాగు మరియు దుందుభి వాగులు ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.బీజేపీ పట్టణ నాయకులు బయ్య రాజు మరియు ఇతర కార్యకర్తలతో కలిసి బాలాజీ పట్టణంలోని అనేక ప్రాంతాలను, ముఖ్యంగా చంద్రవాగు పరిసరాలను సందర్శించారు. చంద్రవాగు ఉధృతితో అచ్చంపేటకు చౌటపల్లి, బాణాల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని తెలిపారు.అలాగే చౌటపల్లి, బాణాల, బొల్గెట్ పల్లి గేట్, చందాపూర్ గేట్ వద్ద ఉన్న వంతెనలపై నీరు ప్రవహిస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. చిన్న చిన్న రోడ్డు డ్యామ్‌లపై నుండి కూడా నీరు ఉధృతంగా పారుతున్నదని చెప్పారు.దుందుభి వాగు ప్రవాహంతో ప్రధాన రహదారి గండిపడటమూ ప్రమాదకరమని బాలాజీ హెచ్చరించారు. నియోజకవర్గంలో పంటలు నీటమునిగిపోవడంతో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.ప్రభుత్వం తక్షణమే నష్టాన్ని అంచనా వేసి రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని బాలాజీ డిమాండ్ చేశారు.




## సూర్యాపేట జిల్లా వాగులు, వంకలు ఉధ్ధృతంగా ప్రవహింపు రైతులకు తీవ్ర నష్టం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- తుఫాన్ ప్రభావంతో సూర్యాపేట జిల్లా పరిధిలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ తెలిపారు. ముఖ్యంగా చంద్రవాగు, దుందుభి వాగులు ప్రమాదకర స్థాయిని దాటి ఉధ్ధృతంగా ప్రవహిస్తున్నాయని ఆయన తెలిపారు.పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని, బ్రిడ్జీలపై నీరు ప్రవహించడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. చిన్న రోడ్డు డ్యామ్‌లపై కూడా నీళ్లు ఉధృతంగా పారుతున్నాయని, దుందుభి అలుగు నీళ్లతో ప్రధాన రోడ్డుకు గండి పడటం అత్యంత ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.నియోజకవర్గంలోని పలు పంటలు నీట మునిగిపోయాయని, దీని వల్ల రైతులకు భారీ నష్టం వాటిల్లిందని నాగు నాయక్ పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే నష్టాన్ని అంచనా వేసి రైతులను పూర్తి స్థాయిలో ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## డీజీపీ శివధర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఎంవి చారి సేవా ఫౌండేషన్


డీజీపీ శివధర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఎంవి చారి సేవా ఫౌండేషన్ చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్)తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా శ్రీ శివధర్ రెడ్డి గారు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, ఈ రోజు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో ఎం.వి. చారి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా, ఫౌండేషన్ తరఫున డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి గారికి సన్మాన పత్రం అందజేసి, ఆయన ప్రజాసేవా దృక్పథం మరియు నాయకత్వ నైపుణ్యానికి అభినందనలు తెలిపారు.ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ,"తెలంగాణ పోలీసు వ్యవస్థలో సాంకేతికత, పారదర్శకత, ప్రజా సేవాభావం పెంపొందించడంలో శ్రీ శివధర్ రెడ్డి గారు మరింత ప్రగతి సాధిస్తారని విశ్వసిస్తున్నాం," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్యార కృష్ణ, రాజుల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రతుకుతెరువు కోసం వచ్చి ప్రాణం పోయింది..!

### నల్లగొండ ఉరుసు మేళాలో విషాదం..!



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:29 స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.యూపీ రాష్ట్రానికి చెందిన రియాజ్(25) అనే వ్యక్తి విద్యుత్ షార్ట్ తగిలి మృతి.ఉర్స్ మేళాలో "హర్ ఏక్ మాల్" ఐటమ్స్ అమ్ముకుంటూ బ్రతుకుతెరువు సాగిస్తున్న రియాజ్...షాపులో కరెంటు కోసం పక్క షాపు నుంచి తీగ లాగి, టేప్ బదులు ప్లాస్టిక్ కవర్లు చుట్టాడు...వర్షం వల్ల నీరు కవర్లలో చేరి, ఇనుప ర్యాకులకు కరెంటు పాకింది...రియాజ్ ర్యాక్ తాకగానే షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు...బ్రతుకుతెరువు కోసం వచ్చిన రియాజ్ ు విద్యుత్ షాక్‌తో కాలం చేసుకున్నాడు...వన్ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు...మృతుడిని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమాష్టం నిమిత్తం తరలించారు



## ప్రధానం వేడుకకు హాజరైన మాజీ జడ్పీటీసీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబూర్గంపహాడ్ మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/29మొరంపల్లి బంజార గ్రామ పంచాయతీలో గల వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు బత్తుల వెంకటరామిరెడ్డి - సామ్రాజ్యం దంపతుల ప్రధమ పుత్రిక "సుస్మిత - నివాసరెడ్డి" ల ప్రధానం వేడుకకు హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత గారు, వారితో పాటు మాజీ వార్డ్ మెంబర్ కామిరెడ్డి పద్మ, కైపు కగేందర్ రెడ్డి, మూల బాలి రెడ్డి, గంగుల చంద్రశేఖర్ రెడ్డి, బాలనాగిరెడ్డి, కురుకుంట్ల చిన్నప్పరెడ్డి, మరియు బంధుమిత్రులు పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వ్యాప్తంగా తుపాన్ ప్రభావం తో నష్టం

### వరి, మొక్కజొన్న, పత్తి రైతులను ఆదుకోవాలి- కొరంపల్లి జెన్నారెడ్డి



29/10/2025 సిద్దిపేట జిల్లా //ప్రజాగొంతుక న్యూస్ జిల్లా స్టాప్ రిపోర్టార్ చల్మెడ నర్సింలు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాల కారణంగా నష్టపోయిన వరి, మొక్కజొన్న, పత్తి పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించి తగిన నష్ట పరిహారం అందివ్వాలని మిరుదొడ్డి మండల రైతు సంఘం ఉపాధ్యక్షులు కొరంపల్లి జెన్నారెడ్డి అన్నారు. అదేవిదంగా ఐకేపీ, %ూాజూ% సెంటర్ లలో ఉన్న వరి దాన్యాన్ని తడవకుండా ఉంచడానికి టార్పాలిన్ కవార్లను అందచేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు